తెలంగాణ దేశానికే మోడల్

6 లో

మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం I 04 I ఏప్రిల్ I 2023 I పేజీలు : 14

కట్టుకున్నోడే కాలయముడు

– మహిళా కండక్టర్ దేవమణి హత్య

– తల్లి మరణం తెలియకుండానే పదో తరగతి పరీక్ష రాసిన కుమారుడు

– కండక్టర్ మృతికి ఆర్టీసీ వర్గాల ప్రగాఢ సంతాపం

– స్వగ్రామంలో అంత్యక్రియలు

అనుమానం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఇద్దరు మహిళలను బలితీసుకుంది. కట్టుకున్నోడే కాలయముడై భార్య ఉసురు తీసుకున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ రెండు ఘటనలు సోమవారం విషాదాన్ని మిగిల్చాయి. భార్యను భర్తలే కడతేర్చిన అమానవీయమైన ఘటనలు ఖమ్మం, ములకలపల్లిలో జరిగాయి.

ఖమ్మం, ఏప్రిల్ 3(మనం న్యూస్): ఆర్టీసీ ఖమ్మం డిపో మహిళా కండక్టర్ ఎక్కిరాల దేవమణి (36) ఆదివారం రాత్రి హత్యకు గురయ్యారు. బస్ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ, డిపో సమీపంలోని అద్దె గృహంలో ఎనిమిదో తరగతి చదువుతున్న తన కుమార్తె అశ్విత తో దేవమణి నివసిస్తున్నారు. తన మేనమామ కొడుకు అయిన తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇనుప రాంబాబు తో దేవమణి వివాహం జరిగింది. తరచుగా భార్యా భర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో పిల్లల చదువులపై మా గొడవల ప్రభావం పడొద్దనే ఉద్దేశంతో పదో తరగతి చదువుతున్న తన కుమారుడు ప్రణవ తేజ ను ఖమ్మంలోని నిర్మల్ హృదయ హైస్కూల్ హాస్టల్ లో ఉంచి దేవమణి చదివిస్తోంది. సోమవారం నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నందున ఆదివారమే హాస్టల్ లో ఉంటున్న కొడుకు దగ్గరికి వెళ్లి పరీక్షకు కావలసినవన్నీ కొనిచ్చి, మంచి ర్యాంకు సాధించాలని, మంచి చదువుతో ప్రయోజకుడివి కావాలనే తన ఆకాంక్షను కుమారుడికి తెలిపి తన ఇంటికి చేరుకున్నది. ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ ఇంటి గురించి, పిల్లల గురించి పట్టించుకోకుండా తాగుడకు బానిసైన తన భర్తతో వేగలేక, కుటుంబ పెద్దలు చెప్పినా అతను వినకపోవడంతో తనకు విడాకులు ఇప్పించమని ఖమ్మం కోర్టును ఆశ్రయించింది దేవమణి. ఫిబ్రవరి 17న కోర్టు నుంచి నోటీసులు పంపించారు. ఇది ఇలా ఉండగా ఆదివారం రాత్రి మద్యం మత్తులో ఉన్న రాంబాబు ఆమె ఉంటున్న చోటుకు వచ్చి ఆమెతో పెనుగులాడాడు. ఈ క్రమంలో అమ్మని కొట్టొద్దు అంటూ కేకలు వేస్తూ, అడ్డువచ్చిన కూతుర్ని కూడా కొట్టడంతో ఆమె సృహ తప్పి పడిపోయింది. భార్యను తలపై కొట్టే ప్రయత్నంలో ఆమె చేతులు అడ్డం పెట్టగా రెండు చేతులకు బలమైన దెబ్బలు తగిలాయి. వెంటనే తలపై మోదటంతో తీవ్ర రక్తంస్రావమై ఆమె అక్కడికక్కడే మరణించినట్లు స్థానికులు తెలిపారు

ఖమ్మం డిపోలో విషాదం :

తన కుటుంబంలో ఎన్ని సమస్యలున్నప్పటికీ మంచి స్నేహశీలిగా, 2లో...

అనుమానమే ఫెనుభూతమై...

భార్యను కడతేర్చిన భర్త

ములకలపల్లి, ఏప్రిల్ 2(మనం న్యూస్) : భార్యకు వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో కత్తితో అతి కిరాతకంగా నరికి చంపిన ఘటన మండల పరిధిలోని మాధారం గ్రామశివారు జమాయిల్ తోటలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పాల్వంచ వనమా కాలనీ కు చెందిన రాజేష్ ,నవిత భార్యాభర్తలు.భార్య నవితకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో గత కొంత కాలంగా ఇరువురి మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ క్రమంలో భార్యను అంతమొందించాలనే ఆలోచనతో హత్యకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. సోమవారం భర్త రాజేష్ ,భార్య నవితతో మాట్లాడాలని చెప్పి ములకలపల్లి మండలం మాదారం గ్రామ శివారు జామాయిల్ తోటలోకి తీసుకొచ్చి అక్కడే ఆమెపై విచక్షణా రహితంగా దాడి చేసి మళ్ళీ అతనే 100 కాల్ చేశాడు. సమాచారం తెలుసుకున్న ములకలపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వెంటనే భాధితురాలిని పాల్వంచ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెడపై బలమైన గాయం కారణంగా నవిత(32)మరణించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

పది పరీక్షలు ప్రారంభం

99 శాతం హాజరు

ఖమ్మం, ఏప్రిల్ 3(మనం బ్యూరో): పదో తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 16,873 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సిందిగా అందులో16,818 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 55 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు గైర్హాజరయ్యారు.. మొత్తానికి విద్యార్థులు పరీక్ష రాసిన అంశాన్ని పరిశీలిస్తే 99.67% మంది విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాశారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా ఎలాంటి మాస్ కాపీ ఇతర ఘటనలు చోటు చేసుకోలేదని, పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డి.ఇ.ఓ సోమశేఖర్ శర్మ తెలిపారు.

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 పరీక్ష కేంద్రాలు

మొత్తం విద్యార్థులు 12,540

పరీక్షకు హాజరైనవారు 12,480

– జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈనెల 3వ తేదీ సోమవారం నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలు మొదటి రోజైన సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పరీక్షల నిబంధనల నియమాలను అనుసరించి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు 2లో...

మళ్ళీ ఎన్నికలకు రెడీ

ఎంతో అభివృద్ధి చేసిన నాకు మాత్రమే మళ్లీ పోటీ చేసే హక్కు అర్హత ఉంది

– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

– కనీ వినీ ఎరుగని అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

– ఎన్నికలు రాగానే కొంతమంది పగటి వేషగాళ్ళు వస్తుంటారు పోతుంటారు

– కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

5 లో

ఘనంగా స్వర్గీయ దరిపల్లి అనంతరాములు జయంతి ఉత్సవాలు

ఖమ్మం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ – ఖమ్మం, వాణి ఐటిఐ – ఖమ్మం, గౌతమ బుద్ధ మైనారిటీ ఐటిఐ ఇల్లందు మరియు అనుబంధ విద్యా సంస్థలు అయినటువంటి వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ , వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కృషి ఐటిఐ, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల, శ్రీ సాయి కృపా డిగ్రీ అండ్ పీజీ కళాశాల, భువనగిరి నందు స్వర్గీయ దరిపల్లి అనంత రాములు జయంతి ఉత్సవాలను ఘనంగా విద్యార్థుల సమక్షంలో జరుపుకున్నారు. కళాశాలల వ్యవస్థాపకులు దరిపల్లి అనంతరాములుని స్మరించుకుని దరిపల్లి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీ దరిపల్లి నవీన్ కుమార్, దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ దరిపల్లి అనంత రాములు చిన్న స్థాయి నుండి ఉమ్మడి నల్గొండ మరియు ఖమ్మం జిల్లాలలో అనేక విద్యాసంస్థలు స్థాపించి పేద మరియు మధ్య తరగతి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యని తక్కువ ఫీజుతో అందించి వారి యొక్క ఉపాధికి బాటలు వేసినారు. తమ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు దేశ విదేశాలలో స్థిరపడ్డారు అని అన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఒక బీసీ నాయకుడుగా ఉమ్మడి నల్లగొండ మరియు ఖమ్మం జిల్లాలో అనేక కృషి చేశారు. వారి ఆశయ సాధనకై తాము అహర్నిశలు విద్యాసంస్థల అభ్యున్నతికి తమ వంతు కృషి చేసి వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు. ఇంతింతై, వటుడింతై అనుచందంగా తన అభ్యున్నతి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు. దరిపల్లి విద్యాసంస్థల అధినేత పేద విద్యార్థుల పాలిట విద్యా ఆశాజ్యోతి శ్రీ దరిపల్లి అనంత రాములు జయంతి ఉత్సవాల సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి కిరణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒకరు కష్టపడి ఇష్టంగా చదవాలని కీర్తిశేషులు దరిపల్లి అనంత రాములు గారి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని కష్టపడితే జీవితంలో వచ్చే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని దేనినైనా సాధించే సత్తాను మన యొక్క కష్టపడేతత్వంతోనే సాధించగలమని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ఫ్యాకల్టీ అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు లాలు ప్రవీణ్ వెంకట్ మరి విద్యార్థులు గణేష్ రామ్ చరణ్ వీరన్న శ్రీధర్ రామ్ ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రి లోని రోగులకు బ్రెడ్స్, పండ్లు పంచినారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల యాజమాన్యం తరుపున కరస్పాండెంట్ స్వాతి,గందే అప్పారావు, ప్రిన్సిపల్ డాక్టర్ డి కిరణ్, ఫ్యాకల్టీ లాలూ, ప్రవీణ్, మూర్తి సార్, సందీప్, ప్రసన్న వెంకట్, సీత,విద్యార్థిని మరియు విద్యార్థులు తో పాటు వాణి ఐటిఐ ప్రిన్సిపల్ తాజుద్దీన్, ప్రవీణ్, భరత్, కృష్ణమూర్తి, ప్రభాకర్, దండు వెంకటేశ్వర్లు గౌతమ బుద్ధ మైనారిటీ ఐటిఐ ఇల్లందు అస్మత్, అనిల్, బి అనిల్, రామ్కీ విద్యార్థులు పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారంటూ సర్పంచుల నిరసన

తిరుమలాయపాలెం: ఏప్రిల్ 3 (మనం న్యూస్) : వైన్స్ షాపులో అడిగిన మద్యం లేకుండా, బెల్ట్ షాపుల్లో లభిస్తోందని.మద్యం షాపుల యజమానులు బెల్ట్ షాపుల నిర్వాహకులతో కుమ్మకై అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ.. అందినకాడికి దండుకుంటూ..సామాన్య ప్రజలను పీడిస్తున్నారని, తిరుమలాయపాలెం మండల సర్పంచులు సర్వసభ్య సమావేశంలో నిరసన వ్యక్తంచేశారు. మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. మూడు నెలలకు ఒకసారి జరిగే జనరల్ బాడీ సమావేశానికి మండలంలోని అధికారులు,ఎంపీటీసీలు, సర్పంచులు హాజరై, గ్రామాలలోని సమస్యలపై చర్చించి తీర్మానం ద్వారా పరిష్కరించుకుంటారు. సమస్యలు పరిష్కరించుకోవడానికి వేదికైన సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరకావాలిసిన పలువురు అధికారులు డుమ్మా కొట్టగా, ఎప్పటిలాగే వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు సైతం గొరజరయ్యారు.వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపుల నిర్వాహకులతో చేతులు కలిపి ఎమ్మార్పీ రేట్లకంటే అధిక ధరలకు అడ్డుగోలుగా మద్యం విక్రయాలు జరుపుతున్నారని ఆ శాఖపై

పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.వైన్ షాపుల్లో అందుబాటులో ఉండవలిసిన మద్యన్ని ప్రత్యేక వాహనాల ద్వారా బెల్ట్ షాపులకు తరలిస్తున్నారని,బెల్ట్ షాపుల్లో ఎమ్మార్పీ ధరాలకంటే అధికంగా వసూళ్లు చేస్తున్నారని ఆ శాఖ ఇంచార్జ్ ఎస్సై ఎం సరితను సర్పంచులు కొండబాల వెంకటేశ్వర్లు,ఆలస్యం నాగేశ్వరరావు, బొబ్బిలి భరత్ చంద్ర,పోలెపొంగు సంజీవయ్య,రమేశ్,భిక్షం,శ్రీను, మహిళా సర్పంచులు నిర్మల,హైమావతి నిలదీశారు.అబ్కారి శాఖ తీరు నిరసిస్తూ.. సర్పంచులు సభ నిర్వహించు పోడియంపై బైఠాయించి నినాదాలు చేశారు.సరైన చర్యలు చేపట్టాలని,లేని పక్షంలో సమావేశాన్ని బైకట్ చేస్తామని హెచ్చరించారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ : ఒకరి మృతి

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 3(మనంన్యూస్) : పాల్వంచ మండల పరిధిలోని దంతల బోర గ్రామపంచాయతీ పరిధిలో ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందారు ముగ్గురికి తీవ్ర గాయాల పాలయ్యారు వివరాల్లోకెళ్తే కందుకూరి నాగేశ్వరరావు వయసు 45, కందుకూరి భార్య నర్సమ్మ 40 ఇద్దరు ద్విచక్ర వాహనంపై గ్రామాలలో వెళ్లి బట్టల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు .వీరికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. గ్రామాల్లోకి వెళ్లి తిరిగి దంతల బోర సొంత గ్రామానికి వస్తుండగా అటువైపుగా మద్యం మత్తులో ఇద్దరు యువకులు గణప రామకృష్ణ, గౌరీ సాయి,ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో భర్త నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందారు. భార్యకు బలమైన గాయాలు అయినాయి. గణప రామకృష్ణ,గౌరీ సాయి లకు తీవ్ర గాయాలు కావడంతో పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పాల్వంచ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శివాలయం అభివృద్ధిపై కమిటీ సమావేశం

సుజాతనగర్, ఏప్రిల్ 3(మనం న్యూస్) శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో శివాలయం అభివృద్ధి కార్యక్రమాల గురించి సోమవారం చర్చించారు. సుజాతనగర్ పరిసర ప్రాంత ప్రజలు గ్రామాల పెద్దల సమక్షంలో జరిగినటువంటి సమావేశంలో శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం శివాలయం ధ్వజస్తంభం ప్రతిష్ట గంగాలమ్మ దేవాలయం కాలభైరవ దేవాలయం నందీశ్వరుడు ఆర్చి మండపం కళ్యాణ మండపం యాగశాల ఆఫీసు రూమ్ తదితర అంశాలపై పెద్దల సమక్షంలో కొన్ని కీలకమైన నిర్ణయాలను తీసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా బాధ్యతతో ఉండాలని అన్నారు ప్రతిష్ట కార్యక్రమాలకు ప్రత్యేక నిర్వహణ కమిటీలు వేసి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరావు చేతుల పరమయ్య ఉబ్బనపల్లి ప్రసాద్ భుక్య శోభన్ సుక్కల రాధిక గడ్డం వీర రాజశేఖర్ గ్రామ పెద్దలు సర్పంచ్ శిఖ కృష్ణవేణి సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య ఎంపీటీసీ మూడు గణేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడా హరి ప్రైవేటు వైద్యులు పోటు రాఘవరావు, పగడాల లక్ష్మా రెడ్డి, ఉడుముల తిరుపతిరెడ్డి కత్తి వెంకన్న బాలకృష్ణ సుగ్గల శ్రీను బొడ్డు బుజ్జి గంగాధర కోటేశ్వరరావు బొడ్డు కేశవరావు మడిపల్లి శ్రీనివాసరావు కొప్పుల శ్రీనివాసరెడ్డి లింగం సత్యనారాయణ రెడ్డి గాజుల సీత రాములు గరిక సాంబయ్య అన్నపురెడ్డి బాలిరెడ్డి లావుడియ సత్యనారాయణ, కీసర వెంకటేశ్వరరెడ్డి పాతర్ల మాచిన్ని శ్రీకాంత్ కృష్ణమనాయుడు సుధాకర్ చిట్లూరి కిషోర్ మేరీ మహేష్ పాల్గొన్నారు

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలోనే హాజరయ్యారు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల 50 నిమిషాల వరకు నిర్వహించే ఈ పరీక్షలకు విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులతో సకాలంలో హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 70 పరీక్ష కేంద్రాలలో మొత్తం విద్యార్థులు 12,540 మంది పరీక్ష రాయాల్సి ఉండగా తొలి రోజు 12,480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు మిగతా 60 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. వీరితోపాటు జిల్లాలో ప్రైవేట్ విద్యార్థుల కోసం రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు ఈ పరీక్ష కేంద్రాల్లో 175 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సిఉండగా, ఉండగా 149 విద్యార్థులు హాజరయ్యారు 26 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాలలో తరగతి గదుల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాలను ఏర్పాటు చేశామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా తరగతి గది వద్దనే మంచినీటి సౌకర్యంతో పాటు అత్యవసర పరిస్థితులు వైద్య చికిత్సలు చేయాల్సి వస్తే వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో సోమవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు జిల్లా పరిశీలకులు శ్రీనివాసచారి ఐదు పరీక్ష సెంటర్లను తనిఖీ చేశారని, తాను నాలుగు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని, ఏసీజీఇ మాధవరావు మూడు కేంద్రాలను తనిఖీ చేశారన్నారు. వీరితోపాటు జిల్లా వ్యాప్తంగా ఐదు ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు 25 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మొదటి రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు.

కట్టుకున్నోడే కాలయముడు

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడు నవ్వుతూ తన విధులు సక్రమంగా నిర్వహించే దేవమణి దారుణ హత్య పట్ల ఆర్టీసీ ఖమ్మం డిపో అధికారులు, ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దేవమణి అంతిమ ఖర్చుల నిమిత్తం సంస్థ నుండి రు.20,000 ను ఖమ్మం డిపో యాజమాన్య ప్రతినిధిగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాయప్ప ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.

పదవ తరగతి పరీక్ష రాసే వరకూ కుమారుడికి తల్లి మరణం తెలియదు

సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్ష రాయాల్సిన దేవమణి కుమారుడు ప్రణవతేజ కు పరీక్ష పూర్తయ్యే వరకూ తన తల్లి మరణ వార్త తెలియజేయలేదు. పరీక్ష పూర్తయిన తర్వాత స్కూల్ యాజమాన్యంతో మాట్లాడిన బంధువులు ప్రణవతేజను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీ వద్దకు తీసుకురావడం తో ఒక్క సారిగా అక్కడ కొంత ఉద్విగ్నిత ఏర్పడింది. జరిగిన సంఘటనను నెమ్మదిగా కుమారుడికి తెలపడంతో తల్లి భౌతిక కాయాన్ని చూసిన ప్రణవ తేజ బోరున విలపించడంతో బంధువులందరూ ఒక్క సారిగా కన్నీరు మున్నీరయ్యారు. నిర్మల హృదయ హైస్కూల్ కరస్పాండెంట్ సాంబశివారెడ్డి ప్రభుత్వ వైద్యశాల వద్దకు వచ్చి తన స్కూలు విద్యార్థి ప్రణవతేజ్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

పుట్టిల్లు పినపాకలోనే అంత్యక్రియలు:

మృతురాలు దేవమణికి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో శవ పరీక్ష పూర్తయిన అనంతరం భౌతికకాయాన్ని ఆమె స్వగ్రామమైన వైరా మండలం పినపాక గ్రామానికి తరలించి తన పుట్టినింటిలో బంధువులు,స్నేహితులు,గ్రామస్తుల అశ్రునయనాల మధ్య క్రైస్తవ సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఆర్టీసీ అధికారులు, సంఘాల సంతాపం:

దేవమణి మరణం పట్ల ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు,అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆర్.రామయ్య,చార్ట్ కంట్రోలర్ ఏఎస్ రావు,సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ కానిస్టేబుళ్లు భాస్కర్,పాషా,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు,రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,నాయకులు తోకల బాబు,పర్వీన్,మల్లికాంబ ఖమ్మం డిపో కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు సిరిపురపు సీతారామయ్య, గుండు మాధవరావు నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,గుగ్గిళ్ళ రోశయ్య,సరిత,కందికొండ నాగేశ్వరరావు,భాగ్యలక్ష్మి తెలంగాణ మజ్దూర్ యూనియన్ డిపో కార్యదర్శి మెరుగు రవీంద్రనాథ్ నాయకులు యాదగిరి,ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ అధ్యక్షులు పిల్లి రమేష్,ఎ. అనిత తదితరులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

విజయాలు సాధించడానికి అంగవైకల్యం అడ్డురాదు : డాక్టర్ స్పందన

భద్రాచలం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : గ్రూప్2 పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన నిరుపేద విద్యార్థిని భవాని కుటుంబానికి డా. స్పందన రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు . చదువులో రాణించేందుకు ఎలాంటి వైకల్యం అడ్డు రాదని డాక్టర్ స్పందన తెలిపారు . క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ఆమె తెలిపారు .

సిపిఐ ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయండి

– సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య

మణుగూరు, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ఈ నెల 14 నుండి ప్రారంభమయ్యే సిపిఐ ప్రజా పోరు యాత్ర ను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య పిలుపు ఇచ్చారు. సోమవారం నాడు మణుగూరు సిపిఐ కార్యాలయంలో పట్టణ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మంగి వీరయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బి అయోధ్య హాజరై మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులను,వారి సమస్యలను తెలుసుకోవటానికి సిపిఐ జాతీయ సమితి పిలుపుల మేరకు సిపిఐ రాష్ట్ర నాయకత్వాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈనెల 14 నుండి ప్రజా పోరుయాత్ర ప్రారంభమై 15వ తేదీ మణుగూరు చేరుకుంటుందని దీనికి సిపిఐ పార్టీ నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాష్ట్ర నాయకత్వానికి స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.అనంతరం బైక్ ర్యాలీ గా పివి కాలనీ మీదుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని నాయకులు ప్రసంగిస్తారన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచుతూ ప్రభుత్వం సామాన్యులు నడ్డి విరుస్తున్నారనీ వారు అన్నారు.ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.15వ తేదీ సాయంత్రంజరిగే సిపిఐ ప్రజా పోరుయాత్రలో ప్రతి ఒక్కరు ఎర్రచొక్కా వేసుకొని ,ర్యాలీకి పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళలు, కార్మికులు, యువకులు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సర్ రెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జగం మోహన్ రావు ,పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సాందే కుటుంబరావు , సిపిఐ జిల్లా సమితి సభ్యులు సర్వర్ , అక్కి నరసింహారావు,ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు తోట రమేష్, ఎంపీటీసీ లు కామిశెట్టి రామారావు, పాయం లక్ష్మయ్య,టౌన్ సహాయ కార్యదర్శి ఎస్ . వి. నాయుడు, బొగ్గు ముఠా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల రాజబాబు,శ్రీకాకుళం వీరమల్లు. నారాయణ, కొత్తపల్లి సీతారాములు, వార్డు మెంబర్ సూదిపోగు లక్ష్మణరావు,కణితి సత్యనారాయణ, ఆటో యూనియన్ మల్లేష్ ,వెంకన్న, బోశెట్టి సంపత్ , పగడయ్య, సీతయ్య, మాజీ ఎంపీటీసీ నుణావత్ మంగమ్మ, సరోజిని, వరలక్ష్మి, కారం దుర్గ,, ఆదర్ల రాములు,,లక్ష్మయ్య, ఉపేందర్, శోభన్ మరియు అనేక మంది పాల్గొన్నారు,

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా యుద్ధానికి సిద్ధం

– మాజీ ఎంపీ పొంగులేటి

దమ్మపేట, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయాన్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా యుద్ధానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు అదే విధంగా ఎందరో విద్యార్థుల త్యాగాలకు ఫలితంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్కరికి ఏ ఒక్క కుటుంబానికి మేలు జరగలేదని అది ఒక్క కల్వకుంట్ల వారి కుటుంబానికి మేలు జరిగిందని ఆయన అన్నారుఏ పార్టీ కార్యకర్తలైన అధికార పార్టీకి వద్దకు వెళతారని కానీ నా అభిమానులు నన్ను నమ్ముకొని ఉన్నవారికి నేను అండగా ఉంటానని నా ప్రాణం ఉన్నంతవరకు వారికి తోడుగా ఉంటానని ఆయన అన్నారు అదేవిధంగా మీరు ఏ ప్పుడా అని ఎదురుచూస్తున్నా ఏ పార్టీలోకి నేను వెళతానో ఆ నిర్ణయాన్ని అతి త్వరలోనే ప్రకటిస్తానని నా అభిమానుల మనోభావాలకు అనుకూలంగా పయనిస్తానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మువ్వా విజయ్ బాబు జారే ఆదినారాయణ రావు గంగాధర్ రావు చిన్న శెట్టి యుగంధర్ ఎర్ర ప్రసాద్ రావు పండు బాబు సాయిల నరసింహారావు చామర్తి గోపి శాస్త్రి ఎస్.కె పాషా పొంగులేటి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోషణ పక్వాడా కార్యక్రమం

– ముగింపు రోజున వాచ్యా నాయక్ తండలో పోషణ పక్షోత్సవం

కల్లూరు, ఏప్రిల్ 3 (మనం న్యూస్): మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు 15 రోజులు పాటు నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమం నేటితో ముగిసినది. చివరి రోజు మండల పరిధిలోని చంద్రుపట్ల సెక్టార్ నందు వాచ్యా నాయక్ తండ గ్రామపంచాయతీ నందు నిర్వహించిన పోషణ పక్షోత్సవ కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణకుమారి పాల్గొని గర్భిణీలకు ,బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమం కేవలం 15 రోజులతో ముగిసే కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరి జీవితాలకు అనుసంధానమైన నిరంతరమైన ఆరోగ్య ప్రక్రియ అన్నారు. ఆరోగ్యం పై అవగాహన కల్పించడం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఆహార నియమ నిబంధనలను పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటే ఈ కార్యక్రమానికి సరైన సార్థకత వస్తుందని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రతి ఏటా ఏదో ఒక అంశంపై అవగాహన కల్పిస్తున్నామని ప్రస్తుతం చిరు ధాన్యాలపై పోషణ పక్షోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. చిరుధాన్యాలు ఉపయోగాలను తెలుసుకొని ఆహార పదార్థాలలో చిరుధాన్యాలను చేర్చి తినాలని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలని, రక్తహీనతను నివారించాలని అవగాహన కల్పించారు.చిరు ధాన్యాల పై అవగాహన కల్పించారు.అనంతరం వెల్ బేబీ షో నిర్వహించి, పిల్లలకు బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు బద్రు, సెక్రటరీ ముత్తా రావు, చంద్రుపట్ల సెక్టార్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, పుష్ప, రాధ ,కృష్ణవేణి ,ఆశ వర్కర్ రమాదేవి, స్కూల్ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక భద్రత అవగాహన శిబిరం

మణుగూరు, ఏప్రిల్ 3 (మనం న్యూస్): భద్రాద్రి పవర్ ప్లాంట్ స్టేజ్-1 యు సి బి , టి జీ ఫ్లోర్ ముందు ఉద్యోగుల ప్రయోజనం కోసం బిటిపిఎస్ భద్రత విభాగం, అగ్నిమాపక భద్రత అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది వివిధ రకాల మంటల కోసం వివిధ రకాల అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలో ప్రదర్శన నిర్వహించారు.. అనంతరం అనంత రాములు ఇంచార్జి సింగరేణి కాలరీ రెస్క్యూ ఆపరేషన్స్ కొత్తగూడెం వారి బృందం తో అత్యవసర కార్యకలాపలపై ప్రత్యేక దృష్టితో పాటు సిపిఆర్ పై ప్రదర్శన మరియు శిక్షణ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బిటిపిఎస్ సి.ఈ బి.బిచ్చన్న, ఎస్.ఈ టి. శ్రీనివాస రావు, ఎస్.ఈ. డబ్ల్యూ. రమేష్ బాబు, డి ఈ సేఫ్టీ జి. ఆనంద్ ప్రసాద్ , డి.ఈ శ్రీధర్, సింగరేణి కాలరీస్ రెస్క్యూ టీమ్ ఇంచార్జి అనంత రాములు మరియు వారి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

గుమ్మడి రాజు వైద్యానికి రూ. 4 వేలు ఆర్థిక సాయం చేసిన రవికుమారి

భద్రాచలం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : గత కొన్ని రోజులుగా సమాజ సేవకుడు గుమ్మడి రాజు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమతి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి పూసం.రవికుమారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి గుమ్మడి రాజు నివాసానికి వెళ్లి అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి పూసం. రవికుమారి గుమ్మడి రాజు వైద్యం కోసం 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు స్పందించి వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించిన పూసం. రవికుమారి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి పాల్గొన్నారు.

చిరుధాన్యాలను తీసుకోండి ఆరోగ్యంగా జీవించండి : సిడిపిఓ జ్యోతి

దమ్మపేట, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జమీందారు బంజర గ్రామంలో ఐ సి డి ఎస్ వారి ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారిని వి జ్యోతి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం చాలా మెరుగుపడుతుందని ఆమె తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతాల కార్యక్రమం వెల్ బేబీ షోలు అన్ని రకాల చిరుధాన్యాలతో వంటకాలు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది అలాగే చిరుధాన్యాలు యొక్క ప్రాధాన్యతను చక్కగా వివరించటం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుగుణ సూపర్వైజర్ సాలమ్మ అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్తులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 20 వ డివిజన్ శ్రీ కృష్ణ నగర్ రోడ్ నందు సోమవారం సుడా నిధులు రూ.20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంత లక్ష్మీ జస్వంత్, కార్పొరేటర్ చామకూరి వెంకన్న, డివిజన్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,డివిజన్ మహిళలు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి.ఈ ధరణి కుమార్, ఏ.ఈ సతీష్,వర్క్ ఇన్స్పెక్టర్లు ప్రేమ్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌డే దరఖాస్తులను పరిష్కరించాలి

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి

ఖమ్మం, ఏప్రిల్ 3 (మనం బ్యూరో) : గ్రీవెన్స్ డే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ తో కలిసి, గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ, సంబంధిత శాఖ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం రాజారాం గ్రామం నుండి మెట్టు రాము, తనకు డబల్ బెడ్ రూం ఇల్లు మంజూరుకు కోరగా, ఆర్డీవో ఖమ్మం నకు పరిశీలించి చర్యలకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం చేరువుమాధారం నుండి జి. యోహాను, తనకు ఆసరా పెన్షన్ మంజూరుకు దరఖాస్తు చేయగా, డిపిఎం ను తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. కూసుమంచి మండలం, జక్కేపల్లి గ్రామం నుండి కె. వెంకన్న, తనకు ఏప్రిల్, 2022 నుండి దివ్యాంగుల పెన్షన్ నిలుపుదల చేశారని, విడుదల చేయగలందులకు దరఖాస్తు చేయగా, డిఆర్డీవో ను తగుచర్యకై ఆదేశించారు. కొణిజేర్ల మండలం చిన్నగోపతి నుండి జి. శ్రీను అకాల వర్షానికి తన మొక్కజొన్న చేను పడిపోయిందని, న్యాయం చేయగలందులకు కోరగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. వైరా లో శాంతినగర్ నుండి జాన్ పాడ్ దర్గా ఎన్ఎస్పి కాల్వ ఆక్రమణకు గురైందని, తగుచర్యకై అక్కడి గ్రామస్తులు కోరగా, మండల తహసీల్దార్ ను తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం తాళ్ళమడ గ్రామం నుండి ఏ. సత్యనారాయణ, బెతుపల్లి గ్రామ రెవిన్యూ దాఖలాలో ఉన్న సర్వే నెం. 878 టు 938/1/35 లో 0.17 కుంటల భూమి ధరణి లో నిషేధిత భూముల జాబితాలో ఉందని, దానిని తొలగించి, తన తల్లి మరణించినందున వారసత్వ బదిలీ చేసుకొనుటకు అనుమతికై కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై ఆదేశించారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం నుండి ఏ. వీరభద్రం సర్వే నెం. 17 లోని తన 0.14 కుంట భూమిలో సర్వే నెం. తప్పుగా పడిందని, తగుచర్యకై కోరగా, తహసీల్దార్ ను తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి గ్రామం నుండి దోమకుంట శారద, తనకు ఏదేని శాఖలో అటెండర్ లేదా స్వీపర్ ఉద్యోగం ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పనాధికారిని పరిశీలనకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. రిక్కా బజార్, ఖమ్మం నుండి మహ్మద్ అష్టల్, తనకు పాకబండ పరిధిలోని సర్వే నెం. 26/అ, 27/అ, 34/ఏ/1 లో 2.02 కుంటల భూమి వ్యవసాయ భూమి అయినప్పటికీ, ధరణి పోర్టల్ లో వ్యవసాయేతర భూమిగా నమోదు అయిందని, మార్పు చేసి, కొత్త పట్టాదార్ పుస్తకం ఇప్పించగలందులకు కోరగా, తహసీల్దార్ ను విచారణ కు అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

ఖమ్మం, ఏప్రిల్ 3 (మనం బ్యూరో) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ లతో కలిసి చైర్మన్, దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మహనీయులను, పోరాటయోధులను స్మరించుకునేందుకు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, బి. సి వెల్ఫేర్ అధికారి జ్యోతి నాయకులు అమరగాని వెంకటేశ్వర్లు గౌడ్, బండారు నరేష్, మార్గం శ్రీనివాసరావు, చింతల చెరువు లక్ష్మి, చిత్తారు సింహాద్రి, కూరాకుల వలరాజు, పెల్లూరి విజయ్ కుమార్, పి. ప్రభాకర్, ఎ.రామారావు, మేకల సుగుణా రావు, పెరుగు వెంకన్న, మూడుముంతల గంగరాజు, చిలకల వెంకటనర్సయ్య, వాగ్దాని నరేష్, దేవర వెంకన్న, కాటం యాదయ్య, కాటం కొమరయ్య, జయ్యాల రాంమల్లేశం, దయ్యాల నాగేశ్వరరావు, మాలిగ గౌరీశంకర్, ఉపేందర్, పెద్ద కుమార స్వామి, బాలెం బిక్షం, జిల్లా అధికారులు, సిబ్బంది, బిసి కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం స్మశానవాటికలో పందులను నిర్మూలించాలి

–మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా : ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి) : పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో కిన్నెరసాని రోడ్డు నందుగల ముస్లిం స్మశాన వాటికలో పందులను నిర్మూలించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా సోమవారం నాడు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ ను కోరారు. ముస్లింలు స్మశాన వాటికను పవిత్రంగా భావిస్తారని, ఇలాంటి పవిత్ర స్థలంలో పందుల పెంపకందారులు పందులను పెంచుతున్నారని, దీని కారణంగా ముస్లింల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నెల 23వ తేదీన పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు చనిపోయిన తమ కుటుంబ సభ్యుల సమాధులపై పుష్పగుచ్ఛాలు పెట్టి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ముస్లిం స్మశానవాటికలో పందులను శాశ్వతంగా నిర్మూలించే విధంగా చర్యలు తీసుకొని శుభ్రం చేయించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరడంతో స్పందించిన కలెక్టర్ పాల్వంచ మున్సిపల్ కమిషనరుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారని తెలిపారు. అంతేకాకుండా, నెల 23వ తేదీన రంజాన్ పండుగ పురస్కరించుకొని జిల్లా లోగల 4 మున్సిపాలిటీలలో, 23 మండలాల పరిధిలో గల ఈద్గాల యందు టెంటులు, షామియానాలను ఏర్పాటు చేయడంతోపాటు శానిటేషన్, మంచినీటి సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరడంతో వెంటనే సంబంధిత అధికారులకు తగు చర్యలు చేపట్టేలా చూస్తాం అని అన్నారని తెలిపారు.

గ్రామస్థాయి నుంచి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టాలి

– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

ఖమ్మం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులతో నిర్వహించిన అత్యవసర సమావేశనికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ నిన్న హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన సమావేశం లో పార్టీ విధానపరమైన నిర్ణయాలను తీసుకోవటం జరిగిందని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీపై కక్ష సాధింపు దిశగా రాహుల్ గాంధీ పై అనర్హత వేటుకు నిరసనగా రాష్ట్రపతికి లేఖ లు రాసే కార్యక్రమం గ్రామస్తాయి నుంచి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టాలని మరియు రానున్న రోజులలో పార్టీ ఎటువంటి పిలుపును ఇచ్చినా శ్రేణులు అందరూ కలిసి కార్యక్రమాలను జయప్రదం చేయాలని,ఇటువంటి కార్యక్రమాలలో అనుబంధ సంఘాలు చురుకైనా పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షులు యర్లపల్లి సంతోష్,జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వేగినాటి ఉదయ్,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు వైరా పి సి సి అధ్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి 13వ స్టాటిస్టిక్స్ ఒలంపియాడ్‌లో 'హార్వెస్ట్' కు ర్యాంకులు

ఖమ్మం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : గణిత శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు సంబంధించి జాతీయ స్థాయిలో అడ్వాన్స్‌డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ (ఏఐఎంసీఎస్‌సీ) వారు నిర్వహించే 13వ ఒలింపియాడ్ పరీక్షలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 2వ ర్యాంకుతో పాటు పలు ర్యాంకులు సాధించడం జరిగిందని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా జనవరి నెలలో సి.ఆర్.రావు ఏఐఎంఎస్‌సీఎస్ వారు సంబంధిత పరీక్ష నిర్వహించగా తమ విద్యార్థులు పాల్గొని పరీక్ష వ్రాయడం జరిగిందని, ప్రకటించిన ఫలితాలలో తమ విద్యార్థి కిలారు హర్షిత్ జాతీయ స్థాయి 2వ ర్యాంకు, కిలారు పన్విక్ 3వ ర్యాంకు సాధించడం అభిందనీయమన్నారు. అలాగే ఎం. శరత్‌చంద్ర 4వ ర్యాంకు, ఎం. శ్రీకర్‌రెడ్డి 6వ ర్యాంకు, టి. రేవంత్‌కుమార్ 8వ ర్యాంకు, ఎస్. వెంకటకృష్ణ 9వ ర్యాంకు, సి.హెచ్. ఉన్నికృష్ణ 9వ ర్యాంకు, పి. అన్విదారెడ్డి 10వ ర్యాంకు, వి. జగత్ 12వ ర్యాంకు, యన్. యశస్విని 14వ ర్యాంకు, ఆర్. నవదీప్ 14వ ర్యాంకు, కె. ధాత్రీజ 18వ ర్యాంకు, సి.హెచ్. కృష్ణమధు 18వ ర్యాంకు, ఎ. సుహాసిని 19వ ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. ప్రొఫెసర్ సి.ఆర్.రావు, సి. భార్గవిరావు ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ (ఏఐఎంఎస్‌సీఎస్) వారు జూన్ 29న నిర్వహించే నేషనల్ స్టాటిస్టిక్స్ డే రోజున విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తారని వారు వివరించారు. సోమవారం పాఠశాల ఆవరణలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డిలు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలాషించారు.

దొడ్డి కొమరయ్యకు నివాళులర్పించిన బీసీ సెల్ నాయకులు వెంకటరమణ

ఖమ్మం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : తెలంగాణ రైతంగా సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను ఖమ్మం నూతన కాలెక్టర్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి ఖమ్మం నగర బీసీ సెల్ నాయకులు జక్కుల వెంకటరమణ పూలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య పోరాటాన్ని, ధైర్య సాహసాలతో దొరలను ఎదిరించి నిలబడి, దొరల ఘడీలను కూల్చి నాటి బానిస సంకెళ్లు, భూమీ కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం వారు చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. దొడ్డి కొమరయ్య తెలంగాణ భాగత్ సింగ్ అని నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమం లో రజక సేవా సంఘం జిల్లా అధ్యక్షులు తమ్మరపు బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ ఎన్నికలకు రెడీ

ఎంతో అభివృద్ధి చేసిన నాకు మాత్రమే మరలా పోటీ చేసే హక్కు అర్హత ఉంది
– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
– కనీ వినీ ఎరుగని అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి
– ఎన్నికలు రాగానే కొంతమంది పగటి వేషగాళ్ళు వస్తుంటారు పోతుంటారు
– కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి) : మళ్ళీ ఎన్నికలకు తాను సిద్ధంగా ఉన్నానని, కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన తనకు మాత్రమే తిరిగి పోటీ చేసే హక్కు అర్హత ఉన్నాయని ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు కుండబద్దలు కొట్టారు. సోమవారం కొత్తగూడెం రామవరంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వనమా స్వరం పెంచారు.ఎవరెన్ని జిమ్మిక్కులు , కుతంత్రాలు పన్నినా వెనక్కి తగ్గేదే లేదని, వెనకడుగు వేసేది లేదని ఎన్నికలు రాగానే కొంతమంది పగటి వేషగాళ్ళు వస్తుంటారు, పోతుంటారని కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని వనమా పిలుపునిచ్చారు.తమపై కొందరు పనిగట్టుకుని చేస్తున్న గోబెల్స్ ప్రచారాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పని చేసే వాడికే పట్టం కట్టే సాంప్రదాయం కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలదని, కేసిఆర్ – కేటిఆర్ అండదండలు తమకు పుష్కలంగా ఉన్నాయని, అనేక సర్వే రిపోర్టులలో నెంబర్ వన్లో నేనే ఉన్నానని, తాను అడగగానే కొత్తగూడెం అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ మొన్న 200 కోట్లు నిధులు ఇచ్చారని గుర్తు చేశారు.

కొత్తగూడెం రాజకీయాలలో తనదే ముఖ్య పాత్ర :–

కొత్తగూడెం రాజకీయాలలో తనదే ముఖ్య పాత్ర అని, అన్ని వర్గాల ప్రజల అండదండలు నాకు పుష్కలంగా ఉన్నాయని, కొత్తగూడెం ఎల్లలు తెలియని వాళ్ళు , కొత్తగూడెం అభివృద్ధిలో ఏ పాత్ర లేని వారు , ఎగిరెగిరి పడి పిల్లి గంతులు వేస్తున్నవారని, వారు భంగపడక తప్పదని వనమా జోస్యం చెప్పారు. కొత్తగూడెం పోరాటాలు గడ్డని ఈ గడ్డలో ఎన్నో పోరాటాలు చేసిన వాడిని , ఎన్నో సార్లు ప్రాణాలని సైతం లెక్క చేయకుండా , ప్రజల కోసం , కార్మికుల కోసం ఆమరణ దీక్ష చేసిన వాడినని ఎంఎల్ఏ వనమా గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర మరువరానిదని, తెలంగాణ ఉద్యమంలో పిల్ల గంతులు వేసే వాళ్ళు , పగటి వేషగాళ్ల అడ్రస్ ఎక్కడుందో చెప్పాలని,? కొత్తగూడెం నియోజకవర్గంలో ఎవరి పప్పులు ఉడకవనే విషయం గమనించాలని వనమా ఛలోక్తులు విసిరారు.

పార్టీలో చీలికలు పెడితే సహించేదిలేదు :–

బిఆర్ఎస్ పార్టీలో కలహాలు , చీలికలు పెడితే సహించేది లేదని, దమ్ముంటే 24 గంటలు రాజకీయాలు చేయండని సవాల్ విసిరారు. 24 గంటలు ప్రజలకు అండగా ఉండండి పర్వాలేదు . రెండు పడవల మీద కాలుపెట్టి రాజకీయాలు చేయాలంటే కుదరదని హెచ్చరిస్తున్నానని, కార్యకర్తలు తిరగబడతారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ఇక్కడి కొందరు వ్యక్తులు ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా కుతంత్ర రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొత్తగూడెం నియజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి 80 శాతం ప్రజా ప్రతినిధులు ఉన్నారని, కొత్తగూడెం నియోజకవర్గంలో తనకు ఒక ప్లాట్ ఫామ్ ఉందని, తనకు ఇక్కడనే ఓటు హక్కు ఉందని, ఎన్నోసార్లు ఇక్కడే ఓటేసానని, పుట్టినప్పటి నుంచి ఇక్కడనే జీవిస్తున్నానని, కొత్తగూడెం తన జన్మ భూమి , కర్మ భూమి , పుణ్యభూమని వనమా వ్యాఖ్యానించారు.

కేసిఆర్ అక్కడ – వనమా ఇక్కడ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని, ఒక పండగ వాతావరణంలో రాష్ట్రంలో ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నాయని, ఆత్మీయ సమ్మేళనాలతో కార్యకర్తలలో నూతన జోష్ కనపడుతుందని వనమా కార్యకర్తల్లో జోష్ నింపారు.

3 వేల కోట్ల తో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు :–

తాను 4 సార్లు ఎంఎల్ఏ గా ఉండి కొత్తగూడెం నియోజకవర్గాన్ని సుమారు 3వేల కోట్లతో అభివ్వ చేశానని, మరొక సారి కేసిఆర్ ను సిఎం గా చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్ల పని చేయాలని, ప్రతి పక్ష పార్టీలను లెక్క చేయాల్సిన అవసరం లేదని, వారికి తెలంగాణ రాష్ట్రంలో చోటు కానీ , స్థానం కానీ లేదని వనమా తెలిపారు.

ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భుఖ్య రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, నాయకులు కాసుల వెంకట్, ఎంఎ రజాక్, టీబీజీకేస్ నాయకులు కాపుకృష్ణ, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వజ్జ రాజు, కౌన్సిలర్ లు మోర రూప, కూరపాటి విజయలక్ష్మి, కోలాపూరి ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, వేముల ప్రసాద్, అంబుల వేణు, బండి నరసింహా, మాదా సత్యవతి, కో ఆప్షన్ సభ్యులు దుంపల అనురాధ, ఎంపిటిసి భూక్యా రుక్మిణి, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు సంకు బాపన అనుదీప్, దిశా కమిటీ సభ్యుడు పరంజ్యోతి రావు, అడ్వకేట్లు లక్కినేని సత్యనారాయణ, పోసాని రాధాకృష్ణ, అడపాల పార్వతి, బిఆర్ఎస్ నాయకులు మోరే భాస్కర్, ఎండీ గౌస్, బాలాజీ నాయక్, అరుణ్, మజీద్, రాజు గౌడ్, హుస్సేన్, పితాని సత్యనారాయణ, మోరే రమేష్, దొమ్మేటి నాగేశ్వరరావు, అశోక్, కొయ్యాడ శీను, రాజేందర్, సురేందర్, సూరిబాబు, డాబా నాగేశ్వరరావు, కూరపాటి సుధాకర్, లచ్చిరాం, బుక్య శ్రీను, పురుషోత్తం, రెడ్డి బ్రదర్స్, ఉమర్, రాసపల్లి ప్రసాద్, బుచ్చయ్య, మాదా శ్రీరాములు, చెల్లా భాస్కర్, మధుసూదన్ రావు, విజయ, వాణి రెడ్డి, చల్లా శకుంతల, గాయత్రి, మునిలా, నక్క సృజన, నాగమణి, కర్రీ అపర్ణ, మెరుగు అనసూయ, ఆవునూరి చంద్రయ్య, అశోక్, మున్నా, ఈశ్వర్, సర్పంచ్ రతన్ నాయక్, ఫోటోగ్రాఫర్ రాజేష్, తమ్మిశెట్టి నాగమణి, పులి మోహన్ రావు, కరాటే శ్రీనివాస్, కూరగాయల శీను, మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, మహిళా నాయకురాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొమరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలి

– అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి

ఖమ్మం, ఏప్రిల్ 3 (మనం న్యూస్): నిజాం దోపిడీకి వ్యతిరేకంగా భూమి కోసం... భుక్తి కోసం... పేద ప్రజల విముక్తి కోసం , సమ సమాజ నిర్మాణానికి తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కోమరయ్య చేసిన ఉద్యమాలు అజరామమని అఖిల భారత యాదవ్ మహాసభ నాయకులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమాన్ని ఖమ్మం లోని చిత్తారు శ్రీహరి యాదవ్ జిల్లా కార్యాలయంలో సోమవారం చిలకల వెంకట నర్సయ్య యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, కొమరయ్య కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడవ నిజాం నుంచి విముక్తి కోసం కొమరయ్య ఎంతో విరోచితమై పోరాటం చేసారని అన్నారు.ఆయన మండుతున్న విప్లవ జ్వాల అన్నారు. ఆయన పోరాటంతో సాయుధ రైతాంగ పోరాటం కీలక మలుపు తిరిగిందన్నారు. దేశ్ ముఖ్ ల అరాచకాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించారన్నారు.నిజాం పతనానికి వీరోచితంగా పోరాడిన కొమరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా కొమరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, పాదిల సతీష్ యాదవ్, తెల్లబోయిన రమణ యాదవ్ సత్తి వెంకన్న యాదవ్, వాకదాని కోటేశ్వరరావు యాదవ్, ప్రభాకర్ యాదవ్, పాదిల భూపతి యాదవ్, మొరిమేకల అమరయ్య యాదవ్, కన్నెబోయిన రవి యాదవ్, శ్రీనివాస్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ వర్ధంతి

ఏన్కూరు, ఏప్రిల్ 3 (మనం న్యూస్): చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రోగులు, గర్భిణీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ మాట్లాడుతూ భరతమాత వీరపుత్రుడు, మరాఠా సామ్రాజ్య యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా మరాఠీ యోధునికి ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు. శివాజీ మహారాజ్ కత్తి ఇంకా మెరుపులు కురిపిస్తూనే ఉందని, అతని గుర్రం ఇంకా మన మనసుల్ని పరుగెత్తిస్తోందని, శివాజీ ధైర్యం, తెగువ ఇప్పటికీ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ మనల్ని ముందుకు నడిపిస్తుందని కొనియాడారు. ఆయన ప్రయాణం హిందువుల ఇళ్ళల్లోని కొత్త వెలుగుల్ని నింపిందని, శివాజీ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా మండల అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ, ఏర్పుల భిక్షం, ఈలప్రోలు వెంకన్న, చిట్టిని వీరభద్రం, రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డుల ఉద్యమం

కూసుమంచి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం జరిగింది. పార్లమెంట్లో రాహుల్ గాంధీని సస్పెండ్ చేయడానికి నిరసనగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పై పార్లమెంట్ లో అనర్హత వేటు వేసినందుకు గాను భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతికి, ప్రధానికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా కూసుమంచి మండల యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అఫీజుద్దీన్, పీరియా నాయక్ , పెండ్ర అంజయ్య, వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండా శ్రీను, బెల్లంకొండ శరత్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి) : ప్రజావాణిలో సమస్య పరిష్కరించాలని ప్రజలు చేసిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు . సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఎండార్స్ చేశారు . ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి వచ్చిన ఫిర్యాదులు కొన్ని ::

పాల్వంచ మండలం , నాగారం గ్రామానికి చెందిన కేసుపాక సావిత్రి భర్త లేటు నాగయ్య ఎస్సి (బి) కులానికి చెందిన నిరుపేదనని , 2002 నుండి 2008 వరకు అంగన్వాడీ టీచరుగా పనిచేశానని , ఆ పోస్టు ఎస్టికి కేటాయించినందున తనను ఉద్యోగంతో నుండి తొలగించారని , 2009 నుండి 2020 వరకు విలేజ్ కో ఆర్డినేటర్ గా పనిచేశానని , ఆ ఉద్యోగం ఆగిపోవడం వల్ల పిల్లలను పోషించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నానని , తనకు ఉద్యోగ అవకాశం కల్పించాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు ఉపాధికల్పనాధికారికి , మహిళా శిశు సంక్షేమ అధికారికి ఎండార్స్ చేశారు .

అన్నపురెడ్డిపల్లి మండలం , గుంపెన గ్రామానికి చెందిన విట్టా సుధారాణి తన తండ్రి ఇంటి ప్రక్కనున్న 10 కుంటల భూమిలో జామాయిల్ వేశానని , కొంత భాగంలో పూరిల్లు నిర్మించుకోవడానికి బాగుచేసుకుంటుండగా జెసిబితో జామాయిల్ తోటను పూర్తిగా ధ్వంసం చేశారని , భూమిలోని రావొద్దని పంచాయతీ అధికారులు అడ్డుకుంటున్నారని తనకు న్యాయం చేయాలని చేసిన పిర్యాదును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు కలెక్టరేట్ ఓఎస్సి సెక్షను ఎండార్స్ చేశారు .

టేకులపల్లి మండలం , 9 వ మైల్‌ండా గ్రామానికి చెందిన గుగులోత్ హరిలాల్ బేతంపూడి రెవిన్యూ పరిధిలోని సర్వే నెం . 282/4/1/1 నందు యం 1.15 కుంటలు , సర్వే నెం . 244 నందు 1.25 కుంటలు , సర్వే నెం . 282/7 నందు 5 ఎకరాలు మొత్తం 8 ఎకరాల భూమి కలదని , పట్టాదారు పాసుపుస్తకం కొరకు మీ సేవలో దరఖాస్తు చేసుకున్నానని , తనకు పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ధరణి కో ఆర్డినేటర్కు ఎండార్స్ చేశారు .

లక్ష్మీదేవిపల్లి మండలం , రేగళ్ల గ్రామానికి చెందిన జె.భీమా , జె.హరిబాబు బోరు వేసుకొన్నామని , ఆర్థిక స్థోమత బాగా లేనందున బోరు ఏర్పాటు చేసుకోలేక పోతున్నామని , కావున సియం గిరివికాస్ క్రింద బోరు మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ విచారణ నిర్వహించి నివేదిక అందచేయాలని ఎండార్స్ చేశారు .

కొత్తగూడెం మున్సిపాల్టీకి చెందిన దూడల కిరణ్ కుమార్ న్యూ గొల్లగూడెం , ప్రగతినగర్ జ్ఞలు జిఓ నెం . 76 ప్రకారం ఖాళీ స్థలాలకు క్రమబద్ధీకరణ పట్టాలు జారీ కొరకు అనుమతిచ్చారని , విచారణ నిర్వహించి విచారణ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు తిరస్కరించబడిన స్థలాలకు క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేయు విధంగా చర్యలు తీసుకోవాలని చేసిన ధరఖాస్తును తిరిగి విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేయు విధంగా చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ విచారణ నిర్వహించి నివేదిక అందచేయాలని కొత్తగూడెం తహసిల్దార్కు ఎండార్స్ చేశారు . దుమ్ముగూడెం మండలం ,సుబ్బారావుపేట గ్రామానికి చెందిన సొందె బద్రయ్య సుబ్బారావుపేట గ్రామం మద్య గుంపులో బాలు 90 సంవత్సరాలుగా జీవిస్తున్నామని , ప్రధాన రోడ్డుకు రావడానికి నిర్మించిన సిసి రోడ్డు ఎటు కలపకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం యంపిడిఓకు ఎండార్స్ చేశారు . ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

ఆరోగ్య మహిళా కేంద్రాల్లో వైద్య పరీక్షలు

– కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి) : ఆరోగ్య మహిళా కేంద్రాల్లో పెద్ద ఎత్తున వైద్య పరీక్షలు నిర్వహించు విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . సోమవారం ఐడిఓసి కార్యాయలపు సమావేశపు హాలులో ఆరోగ్య మహిళా కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహణ , పెండింగ్ సోషల్ ఆడిట్ పేరాలు , 2 వ విడత గొర్రెల పంపిణీ , పంటనష్టం గణన , దళితబంధు యూనిట్లు నిర్వహణ , మన ఇసుక వాహనం తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్య మహిళా కేంద్రాల్లో మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహణకు మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలను పెద్దఎత్తున మొబిలైజ్ చేయాలని చెప్పారు . జిల్లాలోలని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఎర్రగుంట , పర్ణశాల , పెనగడప , యంపి బంజర , కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కేంద్రాల పరిధిలోని మహిళలు ఆరోగ్య పరీక్షలు నిర్వహణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు . మహిళలు పెద్దఎత్తున ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షలు పెంచాలని చెప్పారు . ఉపాధిహామి పథకంలో పెండింగ్ ఉన్న ఆడిట్ పేరాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిఆర్డిఓకు సూచించారు . 2 వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాలనికి చర్యలు చేపట్టాలని పశుసంవర్ధక అధికారులను ఆదేశించారు . ఎంతో ప్రతిష్టాత్మక కార్యక్రమని పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు . నాణ్యమైన యూనిట్లు ఎంపిక చేయుటకు కమిటి ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని చెప్పారు . ఆరోగ్యవంతమైన యూనిట్లు కొనుగోలు చేయాలని చెప్పారు . జిల్లాలో 11060 మంది గొర్రెల యూనిట్లు పంపిణీకి నమోదు కాగా , మొదటి విడతలో 7511 మందికి యూనిట్లు పంపిణీ చేశామని , 2 వ విడత 3549 పంపిణీకి చర్యలు చేపట్టాలని చెప్పారు . యూనిట్లు పంపిణీకి ఎంపికైన లబ్దిదారులు వాటాగా 25 శాతం చెల్లించాలని , మిగిలిన 75 శాతం ప్రభుత్వం సబ్సిడి మంజూరు చేస్తుందని చెప్పారు . అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించేందుకు జరుగుతున్న గణన ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ , ఉద్యాన అధికారులను ఆదేశించారు . ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గణన ప్రక్రియ జరుగుతుందో లేదో నిశిత పరిశీలన చేయాలని చెప్పారు . గణన ప్రక్రియలో రైతులను ఇబ్బందొ పెట్టొద్దని , అర్హులకు పరిహారం అందించాలని ఆయన పేర్కొన్నారు . ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 33 శాతం నష్టం వాటిల్లిన వారికి పరిహారం అందించు విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . దళితబంధు యూనిట్లు నిర్వహణను నిరంతర పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ కమిషనర్లు , యంపిడిఓలను , యంపిఓలకు సూచించారు . యూనిట్లు ఏర్పాటును యాప్లో అప్లోడ్ చేయాలని చెప్పారు . నిర్వహణలో లోపాలుంటే తన దృష్టికి తేవాలని చెప్పారు . మన ఇసుక వాహనం నిర్వహణకు ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు . ధరణి దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు . ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

తెలంగాణ దేశానికే మోడల్

– కార్యకర్తలే బిఆర్ఎస్‌కు బలగం

– సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

– బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండల కేంద్రంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సారధ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు , రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా వుండే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని కార్యకర్తలే పార్టీకి బలం బలగం అని అన్నారు. బిజెపి – కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. పేదలకు సాయం చేయాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. పేదలు, రైతుల కోసం పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీని కాపాడుకుందాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పార్టీలకతీతంగా ప్రతి గడపగడపకు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్న దేశంలో ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు,రైతులకు రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు వంటి నగదు బదిలీ పథకాలతో పాటు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, స్మశాన వాటికలు వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తో పాటు మన ఊరు మనబడి మండలంలో పాఠశాలలను మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు.

దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని చెప్పారు. దొడ్డి కొమురయ్య 1927 లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించారని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య ప్రధాన కారణమని చెప్పారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో చూపిన స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు.తెలంగాణ ప్రజల కొరకు మహనీయుల చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరికి తెలియాలని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారి స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సురేందర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్యకు నామ నాగేశ్వరరావు నివాళి

– పోరాట యోధులకు సముచిత గౌరవం

ఖమ్మం, ఏప్రిల్ 3 (మనం బ్యూరో) : తెలంగాణలో భూ స్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో నివాలర్పించి, స్మరించుకున్నారు.దొడ్డి కొమరయ్య జయంతిని ఏప్రిల్ 3న అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోరాట యోధులకు సీఎం కేసీఆర్ సముచిత గౌరవం కల్పించారని అన్నారు. దోపిడీ, అణచివేతలను కొమరయ్య సమర్థవంతంగా ఎదుర్కొన్నారని అన్నారు.స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిర్లు ఊదారన్నారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కొమరయ్య ప్రాణాలకు తెగించి ఉద్యమించారన్నారు. నిజాం సంస్థానంలో ప్రజలకు స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరు సల్పి వీర మరణం పొందరన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ...ప్రజల రక్షణ కోసం తుపాకీ తూటాలకు నేలకొరిగిన అరుణతార కొమరయ్య అని, తెలంగాణా విప్లవోద్యమంలో ఆయన చెరగని ముద్ర వేశారని నామ అన్నారు.సమ సమాజ నిర్మాణానికి విప్లవ జ్వాలై పరితపించారన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ముందుకు పోవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

దొడ్డి కొమరయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా

– సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమరయ్య 96వ జయంతి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి) : భూస్వామ్య దోపిడి వ్యవస్థకు, పెత్తందారీ ఏకస్వామ్య పోకడలకు వ్యతిరేకంగా దొడ్డి కొమరయ్య చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, అయన అమరత్వం విముక్తి పోరాటాలకు ప్రేరణగా నిలుస్తోందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 96వ జయంతి సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్ర పఠాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ మాట్లాడుతూ సామాన్య కుటుంబానికిచెందిన రెండు పదుల వయస్సు కూడా దాటని వయస్సులో నాటి నిజాం దురాగతాలకు, దొరల ఆరాచకాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో తెలంగాణ గడ్డపై ఒరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్యఅని అన్నారు. కడవెండిలో రెవిన్యూ, పోలీసులతో ప్రజల నుంచి దాన్యానికి పన్ను విధించిన పరిస్థితిలో లెవీధాన్యాన్ని వసూలు చేయడాన్ని నిరసిస్తూ సాగిన వీరోచిత పోరాటంలో అగ్రభాగాన నిలిచి తుపాకీ తుటాలకు బలయ్యాడని, ఆయన మరణంతోనే తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిందని, దొడ్డి కొమరయ్య మరణంతోనే నిజాం నాటి తెలంగాన అంతటా నిరసనలు ప్రారంభమై సాయుధ పోరాటంగా మారిందని గుర్తు చేశారు. దొర, భూస్వామ్య, పటేల్ పట్వారీ వ్యవస్థలను కూల్చడానికి కొమరయ్య మరణం విప్లవ రూపాన్ని తీసుకువచ్చిందన్నారు. నాటి అమర నేతల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, కె. రత్నకుమారి, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, జర్పుల ఉపేందర్, పారుపర్తి రాజు, సర్వేష్, కె. సోమయ్య, బాజోజు రవికుమార్, అబ్జల్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతుల విజ్ఞప్తి

కూసుమంచి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : వ్యవసాయం దండగ అనే మాటనుండి వ్యవసాయం పండుగ అనే రీతిలో వ్యవసాయ రంగందూసుకుపోతున్నది, .తెలంగాణ రాష్ట్రం లో వ్యవసాయం రికార్డు స్థాయిలో పంటలు పండించడం జరుగుతున్నది. ప్రతీ సంవత్సరం రాష్ట్రం లో వరి 42 లక్షల ఎకరాలు సాగు చేస్తుండగా, ఈసంవత్సరం 64.55 లక్షలఎకరాల విస్తీర్ణం లో వరి సాగుచేసారు అని ప్రభుత్వ అంచనా, ఇలా అంచనాలకు మించి వరి సాగుచేయడం పరోక్షం గా ఇతర పంటల సాగు పై తీవ్ర ప్రభావం పడే అవకాశంవున్నది, అది ఎలా అంటే వరిపంటను నీయంత్రించాలి అని ప్రభుత్వం ఆలోచించే అంతలా ఈ పరిస్థితి ఇలా ఉంటే,వేసవిలో వరి ధాన్యం ముగింపు దశకు వచ్చినా కొనుగోలు కేంద్రాల జాడలేదు. ప్రస్తుత వేసవి కాల సేద్యం పూర్తి అయ్యి వరికోతలకు సిద్ధం గా వున్నా ప్రభుత్వం తరుపున కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం ఆలస్యం అవుతుందడం తో, ప్రైవేట్ కొనుగోలు దారులకు విక్రయించడం వలన దళారులకు ఊతం ఇచ్చినట్టు అవుతుంది .అప్రస్తుతం వరికి ప్రత్యేకించి సన్నరకాలకు మార్కెట్ లో మంచి రేటు పలుకుతున్నది. ప్రభుత్వ మద్దతు ధరకన్నా ఎక్కువ రేటు పలుకుతుందడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇదే కొనుగోలు రేటు ఈ వేసవి మొత్తం కొనసాగాలని కోరుకుకుంటున్నారు.కానీ దళారులు ఈ ధర కన్నా తక్కువగా కొనుగోలు చేసే అవకాశం ఉన్నందున, త్వరగా కొనుగోలు కేంద్రాలు తెరిచి రైతులకు మేలుచెయ్యాలని మద్దతు ధర కు కొనుగోలు చెయ్యాలని రైతులు కోరుతున్నారు. సన్నాల మాట ఇలా ఉంటే లావు రకాల కు కొంచెం గిరాకి తక్కువ ఉండడం తో లావు రకాలు త్వరగా కోతకు వస్తాయి, కావున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు త్వరగా ప్రారంభించి, సహకార సంఘాలు, ఐ కే పీ కేంద్రాల ద్వారా కొనుగోలు చెయ్యాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లి, పెరిక సింగారం ప్రాంతాల్లో వరి కోతలు రైతులు ప్రారంభించారు, అకాల వర్షాలు వచ్చే పరిస్థితి ఉన్నందున, వరి ధాన్యం తడవకుండా ఉండాలంటే, రైతులు నష్టపోకుండా ఉండాలంటే, వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, వడ్లను ఎగుమతి చేస్తే, రైతులకు గాని, ప్రభుత్వానికి, వ్యాపారులు గాని, ఎలాంటి నష్టం జరగదని రైతులు కోరుతున్నారు.

క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ పొంగులేటి

ములకలపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మండల కేంద్రంలో పొంగులేటి క్యాంపు కార్యాలయాన్ని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ నాయకులు జారే ఆదినారాయణతో కలిసి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోరం.కనకయ్య ,మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా.విజయ్ బాబు,ఎంపీపీ మట్ల.నాగమణి, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి ,రైసన మండల అధ్యక్షుడు నాగళ్ళ. వెంకటేశ్వరరావు కమలాపురం సర్పంచ్ గొల్ల.పెంటయ్య ,ఇతర నాయకులు,అభిమానులు,పొంగులేటి అనుచరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో కూసుమంచి విద్యార్థుల ప్రతిభ

కూసుమంచి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : గోవాలో జరిగిన థర్డ్ ఇంటర్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ లొ, శివ కరాటే అకాడమీ కూసుమంచి నుండి 5 గురు విద్యార్థులు పాల్గొనడం జరిగింది, జూనియర్ విభాగం లొ 5గురు విద్యార్థులు విజయం సాధించడం జరిగింది, వీరికి ఆర్థికంగా సహాయం అందించి గోవా వెళ్లి ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించేందుకు సహకరించిన, సర్పంచ్ మోహన్ కు ప్రత్యక ధన్యవాదములు కరాటే మాస్టర్ శివ ధన్యవాదాలు తెలిపినారు.

మహిళను కాపాడిన పోలీసులు

మధిర, ఏప్రిల్ 3 (మనం న్యూస్): రోటరీ నగర్ ఖమ్మం కి చెందిన కంసాని కావ్య(భర్త శ్రీను) అనే మహిళ కుటుంబ కలహాల నేపథ్యంలో ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో మధిరలో ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకోబోవుగా వాళ్ళ బాబు 100 కి డయల్ చేయగా వెంటనే స్పందించిన కానిస్టేబుల్ శివ, జిఆర్పి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి సదరు మహిళలను కాపాడారు. ప్రతి సమస్యకు పరిష్కారం చావు కాదని కౌన్సిలింగ్ ఇచ్చి మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ నిస్సి హరిణి కి అప్పజెప్పారు. అనంతరం వాళ్ల బంధువులకు సమాచారం అందించి వాళ్ళ ఊరును పంపించడం జరిగిందని హరిణి తెలియజేశారు.

ఏఐసీసీ కార్యదర్శిని కలిసిన సున్నం నాగమణి

ములకలపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరిని జడ్పీటీసీ సున్నం నాగమణి సోమవారం గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారి మధ్య నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై కొంత చర్చ జరిగినటట్లు తెలుస్తోంది.నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని ఇతర విషయాలను ఆయనకు వివరించినట్లు తెలిపారు.

జనరిక్ మందులపై అవగాహన కల్పించాలి

– సర్పంచ్ గద్దల రమేష్

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : జనరిక్ మందుల పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించాలని సోమవారం డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ ని కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సర్పంచ్ గద్దల రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులకు తక్కువ ధరలకే వివిధ మందులను అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జనరిక్ మందుల దుకాణాలను నెలకొల్పిందని అన్నారు. జనరిక్ మందుల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు జనరిక్ మందులపై అవగాహన కల్పించడంలో విపలమైందని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సామాన్య ప్రజలకు జనరిక్ మందుల పై అవగాహన కల్పించాలని కోరినారు

రాహుల్ గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ
పోస్ట్‌కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించిన మానవతారాయ్

సత్తుపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్): సత్తుపల్లి పోస్టాఫీసు సెంటర్ రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి,వెను వెంటనే రాహుల్ గాంధీ ని ప్రభుత్వ బంగ్లా నుండి ఖాళీ చేయచటం అప్రజాస్వామికం అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సత్తుపల్లి నియోజకవర్గం లో ఎ.ఐ.సి.సి పిలుపు మేరకు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని సత్తుపల్లి కాంగ్రెస్ చేపట్టింది.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పట్ల నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ ప్రాధాన మంత్రి నరేంద్ర మోడీ కి లేఖలు రాసి సత్తుపల్లి పోస్టాఫీసు ముందు ఉన్న పోస్టల్ డబ్బాలో ఆ లేఖలను పోస్ట్ చేశారు.ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడతూ, అదాని అవినీతి పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు చేయాలని రాహుల్ గాంధీ లోక్సభ లో మాట్లడితే తట్టుకోలేని మోడీ ప్రభుత్వం రాహుల్ గాందీ పై అనర్హత వేటు వేసి అదాని అవినీతి అంశాన్ని పక్కదారి పట్టించే కుట్రలు చేసిందన్నారు.భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ కి పెరిగిన ప్రజాదరణ చూసి ఓర్వలేని నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని అణిచివేస్తే భారత ప్రజలు మోడీ ప్రభుత్వం పై తిరగబడతారని మానవతారాయ్ మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు,సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ,సత్తుపల్లి మైనారిటీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఫజల్ రహ్మాన్ బాబా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంభంపాటి కాంతారావు,సత్తుపల్లి సోషల్ మీడియా సహ కన్వీనర్ ఎండి సమద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసల ఏడుకొండలు,చీళ్ళ నాగేశ్వరరావు, కొమ్మెపల్లి ఖలీల్,కొమ్మెపల్లి బాజీ, బచ్చు వెంకటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు, మోరుబోయిన ప్రసాద్ యాదవ్,గుర్రాల దేవప్రియుడు,ముద్దు ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు....

మానవత్వం చాటుకున్న 'లంకా '

మధిర, ఏప్రిల్ 3 (మనం న్యూస్): ఏఊరు నీదంటే ఉన్నూరు నాదాంటావు. యేడ నీ ఇల్లంటే చెట్టు నీడన వుంది అంటావు.

ఈ మాటలు అభ్యుదయ కవి నుండి జాలువారిన మాటలు మనం చూసాం, విన్నాం.సరిగ్గా అదే మాటలు చెపుతున్నారు. ఈ అభాగ్యులు ఎవరో కాదు ఎక్కడో కాదు మధిర పట్టణం లో మధిర నందిగామ రోడ్డు లో డంపింగ్ యార్డ్ లో చెత్త చెదారం మధ్య కారుచికటిలో 5గురు బక్క చిక్కిన పిల్లలతో ఇద్దరు భార్య బర్తలు చిత్తు కాగితాలు పాత ఇనుప ముక్క లు ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకుంటూ వాటిని అమ్ముకుంటు జీవనం సాగిస్తున్నారు. వారే గుంటూరు కు చెందిన కొమరగిరి యాదగిరి మరియమ్మ దంపతులు చెత్త లోనె దుర్భర జీవితం అనుభవిస్తూన్నారు. వీరి పరి స్థితి గమనించిన ప్రముఖ సమాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర)లంకా కొండయ్య ఆరోగ్య పరివేక్ష కుడు గా డ్యూటీ కీ వస్తూవెళుతు వీరిని చూసి జాలి పడి వారివద్ద కు ఆదివారం సాయంత్రం వెళ్లి వారి మంచి చెడ్డ లు అడిగి తెలుసుకోని హృదయం చలించి వారి పిల్లలు కు వారికి సరిపడ బట్టలు పిల్లలకు పండ్లు స్టీల్ ప్లేట్లు ఇచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలను యాదవ బజారులో వున్న అంగన్వాడీ సెంటర్ కు పంపించాలి అని తెలియ పరచినారు ఎవరైనా దయార్ద హృదయులు ముందుకు వస్తే నిలువ నీడ కోసం రేకులు షెడ్డు వేయటానికి ముందుకు రావాలి అని కోరుకుంటున్నాను.

మహోద్యమానికి స్ఫూర్తినిచ్చిన కొమరయ్య అమరత్వం
– సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ఖమ్మం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : తెలంగాణలో నిజాం నవాబుల పాలన, దొరలు, దేశముఖ్ ఆగడాలు మితిమీరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో దొడ్డి కొమరయ్య అమరత్వం ఒక మహోద్యమానికి దారి తీసిందని చివరకు అది సువర్ణక్షర లిఖిత రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదిద్దుకుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. కొమరయ్య స్ఫూర్తిగా ప్రజా ఉద్యమాలకు నేటి తరం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సాయుధ తెలంగాణ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి జనగామ జిల్లా కడివెండి గ్రామంలో కొమరయ్య జన్మించారని ఆ గ్రామం విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి ఏలుబడిలో ఉండేదని ఆయన తెలిపారు. దొరలు, వారి అనుచరులు సాగిస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా అనేక మంది ఆంధ్ర మహాసభలో చేరారని ఆ వరుసలో దొడ్డి కొమరయ్య ఆయన సోదరుడు మల్లయ్య ఆంధ్ర మహాసభలో చేరి గ్రామానికి, గ్రామ ప్రజలకు అండగా ఉంటూ వారిని చైతన్యపరిచేవారన్నారు. కొమరయ్య సోదరుడు సాగిస్తున్న పోరాటం నలు దిశలు పాకి 60 గ్రామాల పరిధిలో ప్రజలు చైతన్యవంతులు అవుతుండడంతో కొమరయ్య సోదరులను అంతమొందించాలని దేశముఖు, నైజాం సైన్యం భావించిందని ఆ క్రమంలోనే మల్లయ్య, కొమరయ్యలపై కాల్పులు జరిపారని కాల్పుల్లో దొడ్డి కొమరయ్య మరణించారని ప్రసాద్ తెలిపారు. అప్పటి వరకు ప్రశాంతంగా సాగుతున్న సాయుధ తెలంగాణ పోరాటం కొమరయ్య మరణంతో ఉవ్వెత్తున ఎగిసిపడిందని సామాన్యులు సైతం సాయుధులై తిరుగుబాటు చేశారన్నారు. కొమరయ్య వీరత్వం, అమరత్వం తెలంగాణ నుండి నిజాం రాజును, దొరలను, దేశముఖ్ ను తరిమివేసిందని ప్రజలను మరిచి పాలన సాగిస్తున్న పాలకులను గద్దె దింపేందుకు నేటి తరానికి కొమరయ్య అమరత్వం స్ఫూర్తి కావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14 నుంచి ఖమ్మంజిల్లాలో జరిగే సిపిఐ ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ప్రజా సంఘాల బాధ్యులు తాటి నిర్మల, మల్లికార్జున్, ఇటికాల రామకృష్ణ, జాకీర్, బోడా వీరన్న, పూర్ణ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరులో 'పది' పరీక్షలు ప్రారంభం
– తొలిరోజు ప్రశాంతం

ఏన్కూరు, ఏప్రిల్ 3 (మనం న్యూస్): మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఇందుకోసం మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయాన్నే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొని హాల్ టికెట్ నంబర్లు చూసుకొని తమతమ గదుల్లోకి వెళ్లి కూర్చున్నారు. ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 239 మంది, తిమ్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా రెండు పరీక్షా కేంద్రాలు కలిపి తొలిరోజు 314 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ లుగా ఏ.శైలా, ఎస్ కే.గౌస్, డిపార్ట్మెంటల్ అధికారులుగా రామకృష్ణ, చక్రపాణి వ్యవహరించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎంఈఓ జయరాజు చర్యలు చేపట్టారు.

ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

ఆళ్లపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు డిపార్ట్మెంటు ఆఫీసర్ మోహన్ రావు పర్యవేక్షణ లో ప్రారంభమయ్యాయి, పరీక్ష సెంటర్ పరిసర ప్రాంతాలలో సానిటైజేషన్ చేసి పరీక్ష గదుల లోకి విద్యార్థులను అనుమతించామని మండల వ్యాప్తంగా పరీక్షలు రాసే విద్యార్థులు 99 ఉండగా అందరూ హాజరవడం జరిగిందని చీఫ్ సూపర్డెంట్ కిషన్ తెలిపారు, ఎస్ఐ రతీష్, అరుణ్ ల ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలు చేసి పరీక్షలను సజావుగా జరిపారు,..

భవానికి ఆర్థిక సాయం అందించిన దాతలు

భద్రాచలం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : గ్రూపు 2 పరీక్షల్లో క్వాలిపై అయి ప్రశ్నా పత్రాలు లీక్ అయి పరీక్షలు రద్దు అయినందువలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న భద్రాచలం పట్టనానికిచెందిన బాసిపోగు భవాణి వికలలాంగురాలు (మూగ,చెవిటి) భవిష్యత్ కోచింగ్,మెటిరియల్ అవసరాలకోసం యు ఎస్ ఏ లో నివాసముంటున్న హైద్రాబాద్ వాసి కుమార్ 15000/- ఆర్థికసహాయం అందజేశారు.భవాణి గురించి,ఆమేకుటుంబం గురించి సోషల్ మిడియాలో వచ్చిన కదనానికి స్పందించిన కుమార్ 15,000/- రూపాయలను బండారుచందర్రావు ట్రస్ట్ నుండి ప్రముఖ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ చేతులమీదుగా బండారుచంద్రావు ట్రస్టు సభ్యులు బాసిపోగు భవాణి కి అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ కుమార్ ,హైద్రాబాద్ కిచెందిన శరత్ స్పందించి సహాయం చేయాడాన్ని అభినం దించారు.మానవత్వం కలిగిన ప్రతిఒక్కరు భవాని కి సహాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ కూడా తన వ్యక్తిగతంగా 5,000/- రూపాయలు ఆమెకు సహాయం అందించారు. బండారు చందర్రావు ట్రస్టు కన్వీనర్ బండారుశరత్ బాబు అధ్యక్షతనజరిగిన ఈకార్యక్రమంలో ట్రస్టు నిర్వహకులు కె.బ్రహ్మాచారి,యంబినర్సారెడ్డి,గడ్డం స్వామి , మర్లపాటిరేణుక ,.లీలావతి .లక్ష్మి ,కుసుమ,.జ్యోతి, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'బార్' విజేతలకు ధృవీకరణ పత్రాలు అందచేసిన ప్రథమ శ్రేణి న్యాయమూర్తి

భద్రాచలం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : భద్రాచలం బార్ అసోసియేషన్ ఎన్నికలలో గెలిచిన కోట దేవదానం (ప్రెసిడెంట్), కొలిచెలం నవీన్ కుమార్ (జనరల్ సెక్రటరీ), పులుసు తరణి(వైస్ ప్రెసిడెంట్), సంకా నర్మద (జాయింట్ సెక్రటరీ), రెహమత్ (లైబ్రరీ సెక్రటరీ), పామరాజు తిరుమలరావు (స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ), సాధనపల్లి సతీష్ (ట్రెజరర్) లకు భద్రాచలం జ్యూడీషియల్ ప్రథమశ్రేణి న్యాయమూర్తి ఎం. నీలిమ ధృవీకరణ పత్రాలు అందచేసారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి సి.హెచ్.అంబేద్కర్, నండూరి శ్రీనివాసరావు, ఎం.గణపతిరావు, కొడాలి శ్రీనివాసన్, ఆర్.జయరాజు, శ్రీమన్నారాయణ,డి.రాము, పి.భాస్కరరావు, రజని, యస్.రమేష్, రాజేంద్రవర్ధన్ ,చీమల నర్సింహారావు, తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

--ముగ్గురు గైర్హాజరు : పరీక్షా కేంద్రాలను సందర్శించిన డీఈవో

కారేపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : సింగరేణి మండలం లో పదవ తరగతి పరీక్షలు మూడు పరీక్ష కేంద్రాలలో సోమవారం ప్రారంభమయ్యాయి జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎమ్మార్వో టి శ్రీనివాస్, ఎంపీడీవో ఎన్ చంద్రశేఖర్, ఎంపీ ఓ రాజారావులు పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద కల్పించిన మౌలిక సదుపాయాలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు త్రాగునీరు మౌలిక సదుపాయాలు కల్పనలో ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. కారేపల్లి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 223 మంది విద్యార్థులకు గాను 253 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలలో 250 మంది విద్యార్థులలో 248 విద్యార్థులు హాజరు కాగా ఇద్దరూ గైరాజరయ్యారు. కోమట్ల గూడెం పరీక్షా కేంద్రాల్లో 185 మందిలో 184 మంది పరీక్షలు రాయిగా ఒక్కరు హాజరు కాలేదు. మూడు కేంద్రాలలో ముగ్గురు విద్యార్థులు మాత్రమే పరీక్షలకు గైరాజలయ్యారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 658 మంది విద్యార్థులలో 655మంది పరీక్షలకు హాజరయ్యారు. ఉదయమే విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకొని తమ హాల్ టికెట్ల నెంబర్ల వారీగా ఏ ఏ తరగతి గదిలో పడ్డాయో పరిశీలించుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్దకు వచ్చిన విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం కేంద్రాల్లోకి అనుమతినిచ్చారు,. మండలంలో 613 మంది విద్యార్థులు మూడు సెంటర్లలో పరీక్ష రాస్తున్నట్లు ఎంఈఓ జయరాజ్ తెలిపారు. జడ్పీహెచ్ఎస్ కారేపల్లి, టిఎస్ మోడల్ స్కూల్, జడ్.పి. హెచ్.ఎస్ కోమట్ల గూడెంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. 45 మంది సిబ్బంది పరీక్షల్లో విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ సహకారంతో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. అదేవిధంగా పరీక్ష జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు ఇంటర్నెట్ సెంటర్లు మూసి ఉంచారు.ఆర్టీసీ సహకారంతో బస్సులు ఏర్పాటు చేశారు. పరీక్ష సెంటర్లో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

ఇసుక మాఫియాను అరికట్టాలి

– మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య.

బోనకల్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా నుండి తెలంగాణ కి ప్రతిరోజు వందల సంఖ్యలో లారీలతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సోమవారం తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో తెలుగుదేశం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో పేదలకు ఉచితగా ఉచితంగా ఇసుకను అందిస్తే నేడు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందవలసిన ఇసుకను ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటున్నారని, ఈ ఇసుక మాఫియాలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు అధికారులు అండదండల పుష్కలంగా ఉన్నాయని,అన్నారు. వెంటనే ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, జగ్గయ్యపేట నగర అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు బోనకల్ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ,తెలుగుదేశం నాయకులు చిట్టూరి రమేష్ నెల్లూరు శ్రీను పెద్ది రామారావు కనకాల నారాయణ దొడ్డ గోపాలరావు, మైనేని రవికుమార్, చితిరాల వెంకటేశ్వలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన జిల్లాపరిషత్ చైర్మన్

బోనకల్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మండలం ఆళ్ళపాడు గోవిందపురం గ్రామంలో షేక్ నాగుల మీరా ఇటీవల కరెంటు షాక్ ప్రమాదంతో మరణించడం వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో వారికి పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 2,00,000/-లక్షల రూపాయల చెక్కును వారి సతీమణి (నామిని) షేక్ సహిన మండల మరియు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నేరుగా వారి ఇంటికి వెళ్లి లబ్ధిదారునికి, వారి కుమార్తెలకు చెక్ అందజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ సభ్యత్వం కలిగినటువంటి ఏ నాయకునికి కార్యకర్తకు కష్టం వచ్చినా పార్టీ అండగా ఉండాలనే ఉద్దేశంతో పార్టీ సభ్యత్వం కలిగిన నాయకునికి ఇన్సూరెన్స్ చెల్లించి కష్టం వచ్చిన కార్యకర్త కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో పార్టీ ఇన్సూరెన్స్ ను చెల్లించి మనకి లబ్ధి చేస్తూ మనకి అండగా ఉంటున్న చంద్రశేఖర రావు మనమందరం అండగా ఉండాలని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అదేవిధంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మల్లికార్జున రావు మాజీ జడ్పిటిసి బానోతు కొండ కార్మిక శాఖ అధ్యక్షులు బంధం నాగేశ్వరావు మాజీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు ఇటికల శ్రీను సైదా వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు కార్యకర్తలు హాజరైనారు.

6న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

– బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ పిలుపు

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మండల పరిధిలోని పెంట్లం గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఏప్రిల్ 6వ తేదీన గురువారం రోజున ఏర్పాట్లు చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని గ్రామ పంచాయతీలు ఉన్న మండల కమిటీలు,గ్రామ కమిటీలు, టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని, మండలం మొత్తం 1000 నుంచి 1200 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వెంకటేశ్వర్లు, నున్న బసవయ్య, మామిళ్ళపల్లి రామారావు, బండి మాధవరెడ్డి, జంగాల ఉమా మహేశ్వరరావు, సున్నం చిరంజీవి,భారత రాంబాబు, చల్లా రాంబాబు,వాడే రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, కాటంరాజు, నేరెళ్ల లాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

స్థూపం జోలికి వస్తే ఊరుకునేది లేదు.. : చందా మధు

కరకగూడెం, ఏప్రిల్ 3 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ చందా నరసింహారావు స్తూపం జోలికి వస్తే ఊరుకోమని టిడిపి పినపాక నియోజకవర్గం సమన్వయకర్త చందా మధు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పటేల్ పట్వారి వ్యవస్థ నుండి పినపాక నియోజకవర్గం లో పనిచేస్తూ, కరకగూడెం సర్పంచ్ గా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినా చందా నరసింహారావు. ఆయన జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని రామాలయం పక్కన 1999 సంవత్సరంలో స్తూపం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రామాలయం నిర్మాణంలో చంద నరసింహారావు ఉన్నారని కొంతమంది నాయకులు అత్యుత్సాహంతో స్థూపాన్ని తొలగించాలని ప్రయత్నాలు చేస్తున్నారని ప్రయత్నాలను మానివేయాలని ఆయన కోరారు స్తూపం జోలికి వస్తే నియోజకవర్గ వ్యాప్తంగా చందా నరసింహారావు అభిమానులు ప్రజలు తిరుగుబాటు చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందా రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

కరకగూడెం, ఏప్రిల్ 3 (మనం న్యూస్): కరకగూడెం మండలం లో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బట్టుపల్లి అనంతారం, చీరుమళ్ళ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, కస్తూరిబా పాఠశాల విద్యార్థులు 81 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉదయం 9:30 నుంచి 12:30 గంటల వరకు పరీక్ష ఉండడంతో విద్యార్థులు పరీక్షా కేంద్రానికి 9 గంటల లోపే చేరుకొని కేంద్రం వద్ద సందడి చేశారు. గతంలో 11 పరీక్ష పత్రాలు ఉండగా ఈసారి ఆరు పరీక్ష పేపర్లుగా కుదించారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. తొలిరోజు 100% హాజరైనట్టు పదవ తరగతి పరీక్షల చీఫ్ సూపర్డెంట్ రమణ తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు.

ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలి

– మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత

మధిర, ఏప్రిల్ 3 (మనం న్యూస్): మధిర మున్సిపాలిటీ పరిధిలో 18వ వార్డు నందు'కంటి వెలుగు' కార్యక్రమమును మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత , మునిసిపల్ కమీషనర్ రమాదేవి మరియు 18వ వార్డ్ కౌన్సిలర్ అరిగే రజనీ సోమవారం ప్రారంభించారు. సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మొండితో కలత జయకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకొని ప్రతి ఒక్కరు తమకున్న కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ పృథ్వీ , హెల్త్ సూపర్వైజర్, ఆశ వర్కర్ లు, మెప్మా ఆర్పీ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మండల పరిధిలోని అబ్బుడం గ్రామ పంచాయతీలో అబ్బుగూడెం గ్రామంలో 15 లక్షల వ్యయంతో సిసి రోడ్లు అశ్వరావుపేట శాసనసభ్యుడు మెచ్చ నాగేశ్వరావు మంజూరు చేశారని, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో అన్ని గ్రామ పంచాయతీలకు సిసి రోడ్లు మంజూరు చేశారని అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు వెంకటేశ్వరరావు, జంగాల ఉమామహేశ్వరరావు,చల్లా రాంబాబు,నున్న బసవయ్య, కర్రీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

– సమన్వయంతో కలిసి పనిచేయాలి : వైరా ఎమ్మెల్యే రాములునాయక్

కారేపల్లి రూరల్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ఏపాలన కొనసాగుతుందని వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ అన్నారు. సింగరేణి మండలం మాణిక్యారం గ్రామంలో సోమవారం మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణరాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలోనే ఓ గుణాత్మక మార్పు కోసం జాతీయ రాజకీయాల్లోకి వెళ్లటం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రబుత్వాలు అనుసరించిన విధానాల ఫలితంగా అభివృద్ధి జరగలేదని గుర్తించినట్లు చెప్పారు. 2014 కంటే ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రస్తుతం ఉన్న పరిస్థితులను గమనిస్తే ఎలాంటి అభివృద్ధి జరిగిందో స్పష్టమౌతుందన్నారు. గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి పంపిన సందేశాన్ని తీసుకెళ్లాలని, సూచించారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామన్నారు. సంక్షేమ పథకాలకు విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలను కోరారు. తెలంగాణలో ప్రతి కుటుంబానికి కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గ్రామాల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తను బిఆర్ ఎస్ పార్టీ గుర్తిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో వివిధ పార్టీల వారు ప్రజల దగ్గరకు వస్తారని అలా వచ్చిన పార్టీలను నిలదీయాలన్నారు. డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు డిసిసిబి 12 పాయింట్లతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. రైతు కుటుంబాల పిల్లలు విదేశాలలో చదువుకునేందుకు 40 లక్షల

రూపాయల విద్యా రుణాలను సమకూరుస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారు పండగ శ్రీను, భూక్య లక్ష్మణ్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. . ఈ కార్యక్రమంలో ఎంపిపి మా లోతు శంకుతలు, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, మండల పార్టీ ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, మహిళా విభాగం అధ్యక్షులు బానోతు పద్మావతి, ఎంపీటీసీలు శివరాత్రి పార్వతి, బానోత్ రమేష్, భూక్య సోనీ, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, ముత్యాల సత్యనారాయణ, అజ్మీరా వీరన్న, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రంగారావు, అడపా వుల్లారావు, నర్సింగ్ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్ లు కురసం సత్యనారాయణ, మొగిలి ఆదినారాయణ, కోటమ్మ, భద్రమ్మ, గుగులోతు సక్రునాయక్, దిశా కమిటీ సభ్యులు బానోత్ కుమార్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, తోటకూరి పిచ్చయ్య, ఈసాల నాగేశ్వరరావు, తోటకూరి రాంబాబు, బానోత్ సక్రు, శివరాత్రి అచ్చయ్య, భూక్య వాచీయా, ధారావత్ బద్దులాల్, ఈదర కోటేశ్వరరావు, షేక్ షఫీ, ఎర్ జామ్లా, ఉప చాందిని తదితరులు పాల్గొన్నారు.

పేదవాడికి చేరువలో ప్రభుత్వ ఉచిత వైద్యం

– నిరుపేదలకు ఆపన్న హస్తం కంటి వెలుగు : ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్

ఇల్లందు, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ఇల్లందు 17 వార్డులో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని అవార్డు కౌన్సిలర్ జానీ పాషా ఆధ్వర్యంలో నిర్వహించినారు.ఈ కంటి వెలుగు కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గ ఇల్లందు పట్టణ పరిధిలోని ఇల్లెందు మున్సిపాలిటీ 17 వ వార్డ్ నందుగల 13 నంబర్ బస్తి శుభోదయ స్కూల్ నందు స్థానిక వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాష ఆధ్వర్యంలో స్థానికులకు కంటి చూపులు అందించే మహద్భాగ్యం జానీ భాషకు దక్కిందని.పేదోడికి మరింత చేరువలో వైద్యాన్ని అందించేందుకు ప్రతి గ్రామానికి ప్రతి తండాకు ప్రతి బస్తీలోని ప్రజల వద్దకే బస్తీ దవాఖానాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి కంటి వెలుగు కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని కంటిలోపాలతో బాధపడుతున్న వారందరికీ కంటి లోపాలు సవరణతోపాటు అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం చే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమేరకు కళ్లద్దాలు మందులు పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు.. కార్పొరేట్ ఆసుపత్రులలో వేల రూపాయలు వెచ్చించి చికిత్స తీసుకునే నిరుపేద పాలిట కుటుంబాలకు ఈ కంటి వెలుగు కార్యక్రమం నిజంగా ఒక

వెలుగు లాంటిదని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా దాదాపు 83% మంది కంటి లోపాలు ఉన్నవారు చికిత్స తీసుకున్నారని, ఇప్పటివరకు ఎవరైతే చికిత్స తీసుకోలేదో వారు కూడా ఈ అవకాశాన్నిసద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సభ్యులు పులి గండ్ల మాధవరావు, ఇల్లందు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోక్కు నాగేశ్వరావు,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, డాక్టర్ జి.కవిత, జిల్లా నాయకులు సిలివేరి. సత్యనారాయణ, ఈసం నరసింహారావు, 6 వార్డు కౌన్సిలర్ లలిత శారద, 18 వార్డు కౌన్సిలర్ పోటోలు స్వాతి. 21వార్డ్ కౌన్సిలర్ వాంగుడోత్ తార, 14వార్డ్ కౌన్సిలర్ సంద బిందు, పట్టణ కమిటీ ఎస్కే పాషా, రవి తేజ,ఇల్లందు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్, మహమూద్,కంటి వెలుగు వైద్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు..

వలస ఆదివాసీలకు దుప్పట్లు, సోలార్ లైట్లు పంపిణీ

ములకలపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సోమవారం మండలపరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన ధర్మన్ననగర్ లో పాల్వంచ సిఐ నాగరాజు,ములకల్పల్లి ఎస్ఐ సాయి కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో 60 మంది

గోత్తికోయలకు దుప్పట్లు, సోలార్ లైట్లు పంపిణీ చేశారు.చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈదర బాబు చిత్రపటానికి నివాళులు

మధిర, ఏప్రిల్ 3 (మనం న్యూస్): మధిర మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఈదర బాబు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఐతం రామారావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,మల్లాది

హనుమంతరావు, టిడిపి పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, కోటా డేవిడ్, బండారు నరసింహారావు, మైలవరపు చక్రి, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

ప్రశాంతంగా టెన్త్ మొదటి రోజు పరీక్ష

– యంఇఓ వై ప్రభాకర్

మధిర, ఏప్రిల్ 3 (మనం న్యూస్): సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మధిర మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో తెలుగు పరీక్ష

ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ తెలిపారు. మొత్తం 1037 మంది విద్యార్థులకు గాను 1032 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని ఐదుగురు మాత్రమే పరీక్షలకు హాజరు కాలేదని వారు తెలియజేశారు

ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్టీయూ

ఇల్లందు, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మండల పరిధిలోని మామిడి గూడెం. తీగలంచ. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సిపిఐ

ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యాకన్న ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి పాల్గొని మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకూలి 750 రూపాయలు ఇవ్వాలని,వారం రోజులకు ఒకసారి వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారంకై ఐ.ఎఫ్.టి.యు–ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మండల, జిల్లా స్థాయిలో నిర్వహించే ఆందోళన కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు జిల్లా నాయకులు తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈసం లావణ్య,ఎట్టివరలక్ష్మి, చింతరాంబాబు,సనప బాయమ్మ,గోగ్గల ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

చిరుధాన్యాల్లో పోషకాలు పుష్కలం

– డిడబ్ల్యూఓ సంధ్యారాణి : – ఏన్కూరులో పోషణ పక్వాడ

ఏన్కూరు, ఏప్రిల్ 3 (మనం న్యూస్): చిరుధాన్యాలతోనే గర్భిణీలకు పోషకాలు పుష్కలంగా అందుతాయని జిల్లా సంక్షేమ అధికారి సిహెచ్.సంధ్యారాణి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని కమ్మవారి కల్యాణ మండపంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ కామేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ ఎన్.దయామణి ఆధ్వర్యంలో గర్భిణీ, బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో చేసిన వంటకాల ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని అంగన్వాడీ టీచర్లు చిరుధాన్యాలతో రకరకాల వంటకాలు, రాగులతో లడ్డు, జావ, కొర్రలతో పాయసం, అంద్రు కొర్రలతో పాయసం తయారు చేసి తీసుకోచ్చారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్ల తల్లులకు, గర్భిణీలకు చిరుధాన్యాలు వాడకం, పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించి, పోషణ పక్వాడ ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు.

అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితో పిల్లలకు హెచ్ బి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాధవత్ బుజ్జి, ఎంపీడీఓ బయ్యారపు అశోక్, సూపర్ వైజర్లు వెంకటమ్మ, రేఖాభాయి, అంగన్వాడీ టీచర్లు, పంచాయంతి సెక్రటరీ నాగరాజు, పోషణ అభియాన్ బీసీ రమేష్, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలు పేదలకెంతో ఉపయోగం

– పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మండలంలోని చిన్న వెంకటగిరి మద్దులపల్లి సెక్టార్ పరిధిలో ఐ సి డి ఎస్ సి డి పి ఓ సరస్వతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పోషణ పక్వాడ్ సామూహిక శ్రీమంతాలు అంగన్వాడి టీచర్ల పోషణ అభియాన్ ప్రాజెక్టులో భాగంగా వేడుక నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జ్యోతిని వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు నిరుపేద కుటుంబాలకు ఎంతో అండగా ఉన్నాయి తెలిపారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సి డి ఎస్ సి డి పి ఓ సరస్వతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు,చిన్నారులకు అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందరూ తప్పకుండా వినియోగించుకోవాలని, గర్భిణీగా గుర్తించిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో పేరు నమోదు చేసుకొని వారిచ్చే సూచనలు సలహాలు పాటించడంతోపాటు వ్యాధినిరోధక టీకాలను పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా పుడతాడు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వసతులు ఉన్నాయని అందరూ సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు అయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ మహిళలు చిరుధాన్యాలైన మినుములు,పెసలు, రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, సామలు మొదలగు వాటితో తయారు చేసుకున్న ఆహార పదార్థాలు తినడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండటమే గాక రక్తహీనత సమస్యలు రాకుండా ఉంటాయన్నారు.సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా, జడ్పిటిసి యండపల్లి వరప్రసాద్, ఎంపీడీవో అశోక్ కుమార్ , పిహెచ్సి డాక్టర్ శ్రీదేవి ఏపిఎం వెంకటేశ్వర్లు, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్, డి పి ఏ శ్రీనివాసరావు, సూపర్వైజర్లు షకీరా బేగం విజయలక్ష్మి సువర్చల లక్ష్మీ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ షామిలి, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, రేణుక, రమణ, నాగమణి,రాజ్యలక్ష్మి, రాణి,సునీత ,రేవతి కార్యదర్శి చంద్రశేఖర్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

– ప్రజలకు ఇచ్చిన హామీలను కెసిఆర్ నెరవేర్చాలి

– ఆకాశాన్నంటిన నిత్యవసర వస్తువుల ధరలు

ఆళ్లపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మండల కేంద్రంలో సోమవారం సిపిఐ జిల్లా సమితి సభ్యులు మండల వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడినప్పటి నుండి సామాన్య ప్రజలకు అవసరమైన నిత్యవసర వస్తువుల, గ్యాస్, పెట్రోలు, ధరలతో పాటు ఎరువుల ధరలు పెంచడంతో రైతులు నష్టాల పాలవుతున్నారని పెంచిన ధరల వల్ల రైతులు, సామాన్య ప్రజలకు బతుకులు భారం అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కార్పొరేట్ సంస్థలైన ఆదాని, అంబానీలకు అండగా నిలుస్తూ పేద ప్రజలపై భారమోపుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు పోడు భూములకు పట్టాలు, డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, దళిత బంధు, గృహలక్ష్మి పథకం, పేద ప్రజలకు త్వరగా నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం పాలనపై దేశంలో ప్రతి ఇంటికి తెలిసే విధంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి మే 14 వరకు సిపిఐ ప్రజా పోర్ యాత్రలు నిర్వహిస్తుందని ప్రతి కార్యకర్త ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు నర్రేర్ల రాంబాబు, పగడయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, సీనియర్ నాయకులు శ్రీరాం సమ్మయ్య, మండల నాయకులు గుంతోజు శివ, నారెడ్ల బిక్షం, తాటి నాగేశ్వరరావు, రేసు సురేందర్, మలిపెద్ది లాజర్, పరమ ఇమ్మానియేల్, కందిమల్ల సతీష్, వెంకన్న, కాంతారావు, సుజాత, తదితరులు పాల్గొన్నారు..

కండ్ల జోళ్లు ధరించిన వారు మురిసిపోతున్నారు

– కంటి వెలుగు ప్రారంభించిన ఎంపీపీ బెల్లం ఉమా

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ బెల్లం ఉమా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుంది. ఈ పథకాన్ని ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తు. కంటి సమస్యలతో బాధపడుతున్నవారు కంటి వెలుగుతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన వారికి కండ్లద్దాలు అందజేస్తుండడంతో కండ్ల జోళ్లు ధరించిన వారు మురిసిపోతున్నారు. కంటి చూపు సరిగా కనిపించక ఇబ్బందులు పడుతున్న వారికి కంటి వెలుగు కార్యక్రమంతో తమ జీవితాల్లో వెలుగు నింపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేండ్లు చల్లగా ఉండాలని దీవెనార్తులిస్తున్నారు. ఈ కార్యక్రమంలోని సర్పంచ్ గోనె భుజంగారెడ్డి ఎంపీటీసీ జాస్మిన్ మహమ్మద్ ఎంపీడీవో అశోక్ కుమార్ వైద్యాధికారి డాక్టర్ శిరీష సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి రైతు కన్వీనర్ ముత్యం కృష్ణారావు ఉపసర్పంచ్ వున్నం సంగయ్య వార్డు మెంబర్ సురేష్ రాములు రామకృష్ణ గ్రామస్తులు ఆనందరావు ఏర్పుల రాజా చెరుకుపల్లి వెంకట్ నాగయ్య కృష్ణ ఆశ వర్కర్స్ కార్యదర్శి శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల అవగాహన

– పాల్గొన్న మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల ఎంపీడీవో శ్రీనివాసరావు, జడ్పిటిసి శీలం కవిత

ఎర్రుపాలెం, ఏప్రిల్ 3 (మనం న్యూస్): ఐసిడిఎస్ ఎర్రుపాలెం వారి ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదిక లో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపిఎం వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలను తలెత్తుతున్నాయని వీటిని అధిగమించడంలో ప్రతిరోజు క్రమం తప్పకుండా చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా తీసుకోవాలని, అనాతిగా వస్తున్న సాంప్రదాయ బద్ధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల అందరం ఆరోగ్యంగా ఉంటామని, కుటుంబంలో ముఖ్యపాత్ర వహిస్తున్న మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజమే ఆరోగ్యంగా ఉంటుందని వారు అన్నారు. పోషకాహారంతో నిండిన చిరుధాన్యాలు కలిగిన పదార్థాలు తింటే ఆరోగ్యంగా ఉంటారని, ఏ విధమైనటువంటి జబ్బులు భారీన పడకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వారన్నారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో అధికంగా షుగర్ బీపీ వంటి సమస్యలతో బాధపడుతున్నారు దీనికి కారణం పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోకపోవడం ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రతి ఒక్కరు పోషిక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకొని అంగన్వాడి టీచర్లు ఆరోగ్యంతో పాటు స్కూల్ కి వచ్చే చిన్న పిల్లల యొక్క ఆరోగ్యాలను కాపాడే విధంగా పోషక ఆహారాలను అందించాలని వారు అన్నారు.

సింగరేణి అధికారులూ... మా బాధలు ఆలోచించండి

– కిష్టారం అంబేద్కర్ నగర్ ప్రజల ఆందోళన

సత్తుపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ ఎదురుగా జేవిఆర్ఓసి పరిధిలోని రైల్వే బొగ్గు లోడింగ్ ఏరియా సి ఎస్ పి నుంచి వెలుపడే డస్ట్ కాలుష్యాన్ని నివారించాలని సోమవారం కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ గ్రామ ప్రజలు రైల్వే ట్రాక్ పై కూర్చుని నిరసన కార్యక్రమం చేపట్టారు, సింగరేణి పిఓ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, సింగరేణి అధికారులకు ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవటం లేదని మా ఫిర్యాదును సేకరించి పక్కన పెడుతున్నారని, ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి,శై లో బంకర్ల నుంచి వెలుపడే కాలుష్యాన్ని నివారించాలని, లేదా అంబేద్కర్ నగర్ కిష్టారం 350 కుటుంబాలకు తగిన పరిహారంతో పాటు వసతి కల్పించి మమ్మల్ని ఆదుకోవాలని అంబేద్కర్ కాలనీవాసులు వేడుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాలకుర్తి సునీత రాజ్, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, బోలా నాగేశ్వరరావు, మారోజు శ్రీనివాసరావు, వాడపల్లి కోటేశ్వరరావు, వాడపల్లి కరుణాకర్, పిల్లి పేరయ్య,నక్క కుమారి, పాలకుర్తి సరోజినీ ,పాలకుర్తి రజిని, వేము చిట్టి పాప, బాగా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ వ్యక్తి మృతి

కొత్తగూడెం/ జూలూరుపాడు, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి) : ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతిచెందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలూరుపాడు ఎస్ఐ గణేష్ తెలిపారు. జూలూరుపాడు మండలం, సాయిరాం తండా గ్రామానికి చెందిన గుగులోతు నరసింహారావు తండ్రి పేరు చిమ్నా అను అతను, తన యొక్క ద్విచక్ర వాహనంపై కొమ్ముగూడెం వెళ్లి ,అక్కడ పనులు ముగించుకొని రాత్రి 9:30 గంటల సమయంలో సాయిరాం తండా వైపునకు వస్తుండగా, మాచినపేట గ్రామ శివారు అదే రోజు సాయంత్రం వచ్చిన గాలి దుమ్ములకు ఒక చెట్టు పడి ఉండడాన్ని గమనించకుండా, చెట్టును గుద్ది కింద పడిపోయి ఉండగా, అటుగా వస్తున్న కొంతమంది ఆక్సిడెంట్ జరిగిన విషయాన్ని గమనించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించుచుండగా , చికిత్స పొందుతు సోమవారం ఉదయం 6:40 నిమిషాల సమయంలో మరణించి నాడని మృతుడి భార్య గుగులోతు నీలా ఫిర్యాదు ఇవ్వగా, ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోరాట వీరులకు స్ఫూర్తిదాయకుడు దొడ్డి కొమురయ్య

– జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంకు ఆజ్యం పోసిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని, భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ శశాంక కీర్తించారు.సోమవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి పురస్కరించుకొని కలెక్టర్ దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల సమర్పించి నమస్కరించారు. 1927 ఏప్రిల్ 3న జన్మించిన రైతాంగ వీరుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి యోధుడు దొడ్డి కొమురయ్య అని, భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ శశాంక కీర్తించారు. జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడివెండి గ్రామంలో యాదవ వంశంలో దొడ్డి కొమురయ్య జన్మించారన్నారు. ఒకప్పుడు నిజాం పాలనలో నల్గొండ జిల్లాలో భాగంగా ఉన్న కడివెండిలో పేదలు, సామాన్యుల బతుకులు దారుణంగా ఉండేవని. భూమి, పంట, పశువులు, పారే నీళ్లపైనా ప్రజలకు హక్కులు ఉండాలని దొడ్డి కొమురయ్య గ్రామాల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. బానిస తత్వాన్ని నిర్మూలించేందుకు గ్రామగ్రామానా సమావేశాలు పెట్టి ప్రజల్ని ఏకం చేశారన్నారు. ఈ సందర్భంగా జయంతిని జరుపుకోవడం అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అభిలాష అభినవ్, డేవిడ్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి జిల్లా యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినతులను తక్షణమే పరిష్కరించాలి....

– జిల్లా కలెక్టర్ కె.శశాంక.

మహబూబాబాద్, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి): ప్రజలు గ్రీవెన్స్ వినతులను అధికారులు ఆలస్యం చేయకుండా వారి సమస్యలకు తక్షణమే పరిష్కారం అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి లో అదనపు కలెక్టర్ లు అభిలాష అభినవ్,ఎం. డేవిడ్ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామస్తులు గత 60 సంవత్సరాలుగా ధూప,దీప నైవేద్యాలతో మారెమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్నామని 2020 సంవత్సరంలో నేషనల్ హైవే మంజూరు అయి ఆ దేవాలయం మునిగిపోవడం వలన గ్రామస్థులము అందరమూ తీర్మాణం చేసుకుని ఇప్పుడున్న గుడికెదురుగా ఫారెస్ట్ వారు కందకం తీసి హద్దులు ఏర్పరచి మిగిలిన భూమిని గ్రామానికి ఇచ్చిన భూమిలో దేవాలయాన్ని పునః నిర్మాణానికి నిర్ణయించారు. కాని గ్రామానికి చెందిన ఆకుల విద్యాసాగర్ అను వ్యక్తి మా పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని పరిశీలించి మాకు తగిన న్యాయం చేయాలని కోరారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన నిమ్మల వేణుమాధవ్ ప్రయివేట్ సెక్యూరిటీ సంస్థ ద్వారా ఏరియా ఆసుపత్రిలో2020లో సూపర్ వైజర్ గా విధులలో చేరినానని, తర్వాత కొన్ని రోజుల తర్వాత తనని గూడూరు ఆసుపత్రికి సూపర్వైజర్ గా పంపించారని అనంతరం కాంట్రాక్టు మారడంతో నన్ను విధులనుండి తీసివేసి ఏరియా ఆసుపత్రిలో విదులలో చేర్చుకుంటామని అని గత నాలుగు నెలలుగా ఉద్యోగం లోకి తీసుకోవడం లేదని,కరోనా కాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేశానని జీతం లేక, కుటుంబం గడవక చాలా ఇబ్బందిగా ఉన్నదని ఉద్యోగం ఇప్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన రమ తన భర్త చనిపోయి కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉన్నదని తనకు ఇద్దరు పిల్లలు అని ప్రభుత్వం ద్వారా ఆపద్భందు పథకమును మంజూరు చేసి తనకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. గార్ల మండలం ఇందిరా నగర్ కు చెందిన ఆకారపు శోభ తన భర్త చనిపోయాడని కీళ్ళ వ్యాధితో బాధపడుతున్నానని ఇబ్బందిగా ఉన్నదని, ఫించను కూడా రావట్లేదని, ఒక చిన్న డబ్బా కొట్టు పెట్టుకోవడానికి సహాయం చేయగలరని కోరారు. మహబూబాబాద్ కేంద్రానికి చెందిన మత్స్య శాఖ సంఘం సభ్యులు జిల్లాలోని బంధం చెరువులో అక్రమంగా గుర్తుతెలియని వ్యక్తులు మట్టి పోసి గుమిషీ లు వేస్తున్నారని వాటిని వేయకుండా ఆపివేసి చర్యలు తీసుకోవాలని కోరారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎం.నాగమణి గత 18 సంవత్సరాలుగా పట్టణంలో తన ముగ్గురి పిల్లలతో కిరాయి ఇంటిలో జీవిస్తున్నానని ఉండడానికి ఇళ్ళు గాని,స్థలంగాని ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చాప్లతండా 2021-22 రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికకు, 27 రాష్ట్ర స్థాయి గ్రామపంచాయతీ అవార్డులకు ఎంపికైనందుకు కృషిచేసిన అధికారులకు అభినందలు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వేసవి కాలం దృష్ట్యా స్పెషల్ అధికారులు మండలాలలో,గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిధులతో వేసవి కాలం లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విస్తృతంగా ప్రచారం చేయించాలన్నారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో 97 దరఖాస్తులను పరిష్కారం కొరకు కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ ప్రజావాణి లో జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది వార్షిక పరీక్షలు

.....353 మంది విద్యార్థులకు 100% పరీక్ష రాసిన విద్యార్థులు

గార్ల, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారంనాడు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి. గత సంవత్సరం 6 సబ్జెక్ట్ లకు12 పరీక్షా పెపర్లు ఉండేవి కాని పాత పద్ధతి ప్రకారం ఈ ఏడాది ఎస్.ఎస్.సి బోర్డు నిర్ణయం మేరకు విద్యార్థులకు ఒక్కో సబ్జెక్టుకు ఒక్క పరీక్ష చొప్పున మొత్తం 6 సబ్జెక్టులకు 6 పరీక్షలు మాత్రమే నిర్వహించనున్నారు. అందులో భాగంగా మొదటి రోజు తెలుగు పరీక్షలకు మండల వ్యాప్తంగా 353 మంది పదవ తరగతి విద్యార్థులు ఉండగా 353 మంది విద్యార్థులు తెలుగు పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి పుల్ చంద్ తెలిపారు. పరీక్షా హాలులో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటులు చేసినట్లు మాల్ ప్రాక్టీసుకు చోటులేకుండ సి.సి కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పది పరీక్షా కేంద్రాలైన బాలికల ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాలల వద్ద ఎటువంటి అవాంఛిత సంఘటన జరగకుండ 144 సెక్షన్ విధించి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న పేర్కొన్నారు.

మనం
మహబూబాబాద్

ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : సోమవారం నుండి ఎస్సెస్సి (పదవ తరగతి)వార్షిక పరీక్షలు రాష్ట్రం అంతటా ప్రారంభమయ్యాయి. మహబూబాబాద్ జిల్లాల్లో కూడా 9:30 గంటలకు పరీక్ష ప్రారంభం అయ్యింది నిమిషం ఆలస్య నిబంధన ఉన్న నేపథ్యంలో గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. కరోనా సమయంలో 11 పేపర్లను 6 పేపర్స్ గా కుదించి పరీక్షలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం మరల పాత విధానం అమలు చేయాలని భావించిన నేపథ్యంలో నవంబర్ లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు 6 పేపర్స్ తోనే పరీక్షలు ఖరారు చేసారు .మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. జిల్లా వ్యాప్తంగా 50 సెంటర్లలో 8461 మంది విద్యార్థులు పరీక్ష వ్రాస్తున్నవారు కాగా పరీక్షలకు 690 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.

టెన్త్ విద్యార్థుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : రాష్ట్రం అంతటా 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఆర్ టి సి యాజమాన్యం విద్యార్థులకు అండగా సహాయ సహకారాలు అందజేస్తు ప్రత్యేక బస్సులు నడుపుతుంది. బస్టాండ్ నుంచి విద్యార్థులను వారి పరీక్షా కేంద్రాల వద్ద చేరవేస్తూ రూట్ పాస్ ఉన్న విద్యార్థులకు హాల్ టికెట్ చూపించిన విద్యార్థులకు నర్సంపేట, తొర్రూరు, బయ్యారం కేసముద్రం ఏ రూట్ లో ఉన్న 20 కి మీ నుంచీ 35కి మీ వరకూ ఫ్రీ గా చేరవేస్తుందన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కొరకు 7 ప్రత్యేక బస్సులు నడుస్తున్నాయని ఆర్ టి సి టీఐ-3 ఇంఛార్జి గోపి శ్రీనివాస్ తెలియజేశారు.

నడి రోడ్డుపై చెప్పుతో చితక బాదిన మహిళ

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో ఆకతాయిలను నడి రోడ్డుపై చెప్పుతో చితక బాదిన మహిళా.అసభ్యకరంగా ప్రవర్తించిన ఇద్దరు ఆకతాయిలను నడిరోడ్డుపై చెప్పుతో కొట్టి దుమ్ము దులిపేసింది ఓ మహిళ.ఓ మహిళ బైక్ పై వెళ్తుండగా ఇద్దరు ఆకతాయిలు మహిళపై అసభ్యంగా ప్రవర్తించారు...ఇంకేముంది బైక్ అపిన మహిళ ధైర్యంగా బండి దిగి... ఆకతాయిల బండిని అపి తన కాలి చెప్పుతో నడిరోడ్డుపై చితక బాధింది.

బిజేపి నూతన కార్యాలయం ముట్టడి

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బిజేపి నూతన కార్యాలయం లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విఎస్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ముట్టడించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటు ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

పదవులు వద్దు.... పేదవానికి ఇల్లు, ఆరోగ్యానికి ఉచిత వైద్యం అందించండి చాలు

– ఉమ్మడి ఓరుగల్లు జిల్లా అంటేనే గుడిసెల పోరాటం
– సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఎం మహాధర్నా కు పిలుపునిచ్చింది. జీవో నెంబర్ 58 ప్రకారం అర్హులందరికీ 120 గజాల స్థలం అందజేయాలని జీవో 59 లో 500 గజాల వరకు నామినల్ ఫీజ్ తో రెగ్యులరైజ్ చేయాలని ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు ఈ కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా పాల్గొని ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నందున అట్టి భూమిని వారికి కేటాయిస్తూ పట్టాలివ్వాలని ఆయన కోరారు ఇల్లు , కూడు గుడ్డ అందరికీ అవసరమని అందుకోసం ఎర్రజెండా పోరాడుతుందని ఆయన అన్నారు పెళ్ళాం పిల్లలు లేని ప్రధానమంత్రి 300 కోట్లు పెట్టి ఇల్లు కట్టుకుంటున్నాడని పేదవానికి 50 గజాలు జాగా ఇవ్వడానికి మాత్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అటు కేంద్ర ప్రభుత్వానికి నచ్చడం లేదని ఆయన వాపోయారు ఎన్నికల అఫిడవిట్లో తప్పుడు సర్టిఫికెట్లు పెట్టిన మోడీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2022 కల్లా పేదలందరికీ ఇల్లు ఇస్తానని చెప్పి మోసం చేశాడని ఇంకా మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని దండాలు పెట్టే రోజులు పోయాయి దండం పెట్టించుకునే రోజులు వచ్చాయని ఆయన అన్నారు. మాకు పదవులు వద్దు పేదవారికి ఇల్లు ఆరోగ్యానికి ఉచిత వైద్యం అందించండి చాలు ఎర్రజెండా కోరుకునేది అదే58 జీవో ప్రకారం పేదలందరికీ 120 గజాల భూమి ఇప్పించాలని అలాగే గృహ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం పది లక్షలు ఇవ్వాలని వీటి కోసం ఎమ్మెల్యేలు కూడా పేదలకు అండగా నిలవాలని ఆయన కోరారు గుడిసెలు వేసుకుంటున్న పేదలపై ఎవరైనా యాక్షన్ తీసుకుంటే వారిపై చర్య తీసుకోవడానికి కేసీఆర్ని మంత్రులని కలుస్తానని పార్టీ ఏదైనా ఇల్లు లేని పేదలందరూ ఐక్యంగా ఉండి కులమత తేడా లేకుండా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో నాగయ్య, రాజమల్లు ,కుర్ర మహేష్ ,రాజయ్య ఆకుల రాజు, తోట శ్రీనివాస్, వీరయ్య, సిపి యాకయ్య ,ఆంబోతు వెంకన్న ,హేమ నాయక్, ఆళ్ల శ్రీనివాసరెడ్డి ,పి మల్లయ్య, తర్జు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలి

– ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్. మూర్తి

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశము మహ–బాద్ పట్టణంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు మధు అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ ఆర్ ఎల్ మూర్తి హాజరై మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ జరిగి ఇన్ని రోజులు అవుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు 30 లక్షల మంది నిరుద్యోగులు నేడు అయోమయానికి గురవుతున్నారని అప్పులు చేసి పస్తులు ఉండుకోంటు గ్రామీణ ప్రాంతం నుండి హైదరాబాద్ పట్టణంలో నాన అవస్థలు పడుతూ ఉద్యోగ సాధన ధ్యేయంగా కష్టపడుతున్న నిరుద్యోగుల ఆశలు ఆగమైపోయినయని అన్నారు. లీకేజీ వ్యవరం పైన సిట్ విచారణ కాకుండా హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేపర్ లీకేజీ వలన నష్టపోయిన ప్రతి నిరుద్యోగి నెలకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కోరినారు. బోర్డు సభ్యుల నుండి చైర్మన్ దాకా అందరినీ భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజ్ పారదర్శకంగా జరిపి ఎంత పెద్ద వ్యక్తులు ఉన్న కఠినంగా శిక్షించాలని కోరినారు. మొత్తం టిఎస్పిఎస్సి ని ప్రక్షాళన చేసి నిరుద్యోగులకు నమ్మకం కలిగించేలా సమూలమైన మార్పులు తీసుకో రావాలని డిమాండ్ చేశారు. 30 లక్షల మంది నిరుద్యోగులు అయోమయంగా ఆందోళనలో ఉంటే వారికి భరోసా కల్పించేలా మంత్రులు మాట్లాడకపోవడం ప్రభుత్వ తప్పిదాలను కప్పు పుచ్చుకునేల మాట్లాడడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈ సంఘటన పైన ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి తెలంగాణ సమాజానికి బహిరంగంగా వివరణ ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పక్షాన పేపర్ లీకేజీ పై సమగ్ర దర్యాప్తున కోరుతూ ఈనెల 11న ఇందిరాపార్క్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాదీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఒక సందర్భంలో డిమాండ్ చేశారు. తెలంగాణలోని విద్యారంగ సమస్యలు, నిరుద్యోగం అంశల పై ఈనెల 4 5 6 తేదీల్లో సిద్దిపేటలో రాష్ట్రస్థాయి వర్క్ షాపు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయి కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు వీరబాబు, జిల్లా సహాయ కార్యదర్శులు గుగులోత్ సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

గార్లలో ఘనంగా మహావీర్ జయంతి వేడుకలు

గార్ల, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మహావీర్ 2551 జయంతిని పురస్కరించుకొని గార్ల మండల కేంద్రంలో సోమవారంనాడు జైనుల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ముందుగా జైనులు జైన్ మందిర్ ఆలయంలో మహావీర్ భగవాన్ కు భక్తిశ్రద్ధలతో ధార్మిక పూజలు నిర్వహించి మహావీర్ ని ప్రార్థించారు. అనంతరం ఏకరూప దుస్తులు ధరించిన జైనులు జైన్ మందిర్ ఆలయం నుండి గార్ల పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ మహావీర్ భగవాన్ బోధనలైన జియో ఔర్ జీనేదో అహింస పరమో ధర్మ శాఖాహార్ సుఖ్ జీవన్ బితావో అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఏకరూప దుస్తులతో మహావీరుని తత్వ సిద్ధాంతాలు శాంతి సందేహాలతో కూడిన గీతాలను ఆలపిస్తూ నిర్వహించిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మహావీర్ జైన్, విజయ్ కుమార్ జైన్ ,మహేందర్ జైన్, వినోద్ జైన్, విమల్ కుమార్ జైన్, అజయ్ జైన్, ప్రవీణ్ ,విపుల్, విశాల్ జైన్లు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

బయ్యారం, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నాడు ప్రారంభ అయ్యాయి. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండలం లోని అన్ని పాఠశాలల విద్యార్థులకు పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం లో మొత్తం 190 మంది విద్యార్థులకు గాను 190 మంది హాజరయ్యారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్ గా ఎన్. సీతారాం రెడ్డి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా ఎస్. వెంకటేశ్వర్లు వ్యవహరిస్తారు. ఎట్లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఎం రమాదేవి ఆధ్ ఆధ్వర్యం లో బందోబస్తు నిర్వహించారు.

అద్భుతమైన కార్యక్రమం కంటి వెలుగు

– ఎంపీపీ ఈదురు రాజేశ్వరి

పెద్దవంగర, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న అద్భుతమైన కార్యక్రమం కంటి వెలుగు అని ఈదురు రాజేశ్వరి అన్నారు, సోమవారం రోజున మండలంలోని ఎల్పి తండా గ్రామపంచాయతీలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం స్థానిక సర్పంచ్ జాటోత్ తారతో కలిసి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా కంటి వెలుగు కార్యక్రమం నిలిచిందని, ప్రజలలో అంధత్వాన్ని నివారించడమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు పోతుందని కొనియాడారు, అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క హాజరు రికార్డులను పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందివ్వాలని, ఎండాకాలం ఉష్ణోగ్రత ఎక్కువ ఉంటుంది కాబట్టి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ జాటోత్ రెడ్యానాయక్, అవుతుంది ఉపసర్పంచ్ జాటోత్ కండ్య, పంచాయతీ కార్యదర్శి గుగులోతు రవి,డాక్టర్ హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు సోమయ్య, సీసీ సుధాకర్, ఏఎన్ఎంలు అనూష, అనిత, ఆశా వర్కర్ జ్యోతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బేబక్క సంతాప సభ

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్లో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిమ్మగడ్డ సరోజినీ (బేబక్క) సంతాప సభ లో పాల్గొన్న సిపిఎం ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు. సరోజినీ దేవి గోదావరి లోయ ప్రతిఘటన పోరాట యోధురాలని నాయకులు కొనియాడారు.

సర్పంచ్, ఉప సర్పంచ్ ఇద్దరు ఒక్కటై అధికార దుర్వినియోగం

– ఉప సర్పంచ్‌ను తొలగించాలని ఎంపీడీవోకు తీర్మాన పత్రం అందజేత
– ఉప సర్పంచ్‌ను ఎన్నుకునే అధికారం మాకే ఉంది
– వెంటనే నిధుల రికవరీ చేయాలి

పెద్దవంగర, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : ఉపసర్పంచ్ జాటోత్ అమల సక్రు , సర్పంచ్ జాటోత్ చిలకమ్మతో కుమ్మక్కై అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని, ఉపసర్పంచ్ ని వెంటనే ఆ పదవి నుండి తొలగించాలని ఆర్డిఓ ఎల్. రమేష్,ఎంపీడీఓ బి. వేణుగోపాల్ రెడ్డికి మండలంలోని రామచంద్రు తండా గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తీర్మాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులందరూ మాట్లాడుతూ ఉపసర్పంచ్ జాటోత్ అమల సక్రు తీరు సక్రమంగా లేదని,మేము ఉపసర్పంచ్ గా అమలను ఎన్నుకున్నాము.కానీ ఆమె స్థానంలో ఆమె భర్త సక్రు పెత్తనం చలాయిస్తున్నాడని, గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులను స్థానిక సర్పంచ్ జాటోత్ చిలకమ్మతో కుమ్మక్కై తమకు తెలియకుండా మాయం చేస్తున్నాడని, లెక్కలు చెప్పకుండా దాటేస్తున్నాడని అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే గ్రామ సభలో స్థానిక కారోబార్ తో తీర్మానాన్ని ఇంటికి పంపించి మా వేలిముద్రలు తీసుకొని, గ్రామ సభ నిర్వహించినట్లు రికార్డులు చేశారని అన్నారు.ఆర్డిఓ , ఎంపీడీఓ చొరవ తీసుకొని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేస్తూ, ఉప సర్పంచ్ అమలను బాధ్యత నుండి తొలగించాలని, వార్డు సభ్యులందరం కలిసి తీర్మానించుకొని వారికి తీర్మాన పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, వార్డు సభ్యులు జాటోత్ కిషన్, జాటోత్ సుగుణ, జాటోత్ శ్రీలత, పానుగోతు రఘులాల్, జాటోత్ బాలాజీ, జాటోత్ సునీత తదితరులు పాల్గొన్నారు.

పరిపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాల ఆవశ్యకతను గుర్తించాలి....

– కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి): దిన చర్యలో భాగంగా పరిపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాల ఆవశ్యకత ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.సోమవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో మార్చి మాసంలో 15 రోజులపాటు ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే పోషణ పక్వాడ కార్యక్రమం పై కలెక్టర్ సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ప్రతిరోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల ఆహారం తీసుకోగలిగితే సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు.ఐక్యరాజ్యసమితి కూడా చిరుధాన్యాల ఆవశ్యకతను గుర్తించి అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ను గుర్తించినట్లు తెలిపారు.జిల్లాలోని 464 గ్రామపంచాయతీలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో చిరుధాన్యాలపై విస్తృతంగా అవగాహన పరచడం జరుగుతుందని సుమారు 6000 మంది ఈ కార్యక్రమాన్ని తిలకించినట్లు చెప్పారు.హరితహారంలో బొప్పాయి వంటి ఏ విటమిన్ చెట్లతోపాటు జామ ఉసిరి వంటి సి విటమిన్ చెట్లు అంగన్వాడి కేంద్రాలలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలలో నూట్రి గార్డెన్ ఏర్పాటు చేయాలని అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు బాలింత మహిళలకు గర్భిణీలకు చిరుధాన్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.యుక్త వయసు కిశోర బాలికలకు చిరుధాన్యాల ఆహారం ఎంత అవసరమని అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలన్నారు.చిరుధాన్యాలను తీసుకోకపోవడంతో 100% లో 60 మంది రక్తహీనతతో ఇబ్బందులు ఎదుర్కొంటారని చిన్నారులకు కాల్షియం ఎక్కువ అవసరం అవుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చిరుధాన్యాల వినియోగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నదన్నారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రదర్శనశాలలో ఏర్పాటుచేస్తూ విస్తృత అవగాహన పరచాలన్నారు. అదేవిధంగా సుమారు 400 మంది ఉద్యోగులు ఉన్నారని కనీసం 200 మందికైనా బ్రేక్ ఫాస్ట్ గా చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలను అందించగలగాలన్నారు.బహిరంగ మలవిసర్జనకు ఏ విధంగా అయితే స్వస్తిపలక గలిగామో వ్యక్తిగత ఆహారా అలవాట్లు నియమాలు మార్చుకోగలిగితే ఆరోగ్యవంతులుగా ఉంటామన్నారు. అంగన్వాడి కేంద్రాలు పాఠశాలలో వసతి గృహాలలో బిస్కెట్ల వంటి ఆహార పదార్థాలు తగ్గించి చిరుధాన్యాలతో కూడిన న్యూట్రిషన్ ఫుడ్ ను అందజేయగలగాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో వేయింగ్ స్కేల్స్ ఏర్పాటుకు సహకారం లభించడం అభినందించదగినదని అదే రీతిలో చిరుధాన్యాల వినియోగం కూడా పెంచే విధంగా సమాచారాన్ని విస్తృత పరచాలని ప్రజలలో అవగాహన కై ఉద్యమంలా తీసుకెళ్లాలన్నారు.అవసరమైతే వసతి గృహాలలో మెనూ మార్చుకోవాలని చిరుధాన్యాల ఆహార పదార్థాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రదర్శనశాలను కలెక్టర్ సందర్శించి ఆహార పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలను అభినందిస్తూ మరిన్ని ఆహార పదార్థాలను చేస్తూ విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి, జిల్లా అధికారులు సిడిపిఓలు మహిళ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.

మహబూబాబాద్, ఏప్రిల్ 3 (మనం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పత్తిపాకలో ఉన్న గుమ్మడూరు మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శశాంక సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరీలించి విద్యార్థులకు ఎటువంటి అసౌకార్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారలకు ఆదేశించారు. విద్యార్థులు మాస్ కాఫింగ్ కు పాల్పడకుండ చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తు పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ప్రధాన పర్యవేక్షకురాలు అనిత, తాసిల్దార్ నాగ భవాని, విద్యాశాఖ అధికారులు శ్రీరాములు, అప్పారావు పాల్గొన్నారు.

నేటి కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

పాల్గొననున్న ఎమ్మెల్యే హరిప్రియా

– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్.

గార్ల, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : నేడు స్థానిక తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించే కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా హరిసింగ్ నాయక్ పాల్గొననున్నట్లు గార్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ మద్యాహ్నం 1 గంటకు తహశీల్దారు కార్యాలయంలో ఎమ్మెల్యే హరిప్రియా చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందించనున్నారని ఆయన అన్నారు.ఈ కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు పిఎసిఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, సొసైటీ డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, ఆత్మ కమిటీ సభ్యులు, రైతుబంధు కమిటీ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు,అన్ని గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,, లబ్ధిదారులు, పాల్గొనాలని విజయవంతం చేయాలని లక్ష్మణ్ నాయక్ కోరారు.

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం.

రైతులకు ఋణమాఫీ హమీని నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఎంపిటీసిల వాకౌట్

తాగునీటి సమస్యలను పరిష్కరించాలని వైస్ ఎంపిపి డిమాండ్

మద్దివంచ పంచాయతీకి రోడ్లు మంజూరు చేయాలని సర్పంచ్ బాబూరావు ఆవేదన

గార్ల, ఏప్రిల్ 3 (మనం న్యూస్) : గార్ల మండల సర్వసభ్య సమావేశం సోమవారంనాడు రసాభాసగా కొనసాగింది. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో తొలుత వ్యవసాయ శాఖ మండల అధికారి రామారావు తన నివేదికను చదువుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపిటీసిలు అయిన మాలోత్ వెంకట్ లాల్, పసుపులేటి సుజాతరామారావులు 2018 ఎన్నికలలో కెసిఆర్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల వరకు ఋణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు మాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని అందుకు నిరసనగా మండల సర్వసభ్య సమావేశాన్ని వాకౌట్ చేసి వెళ్లిపోయారు.పిఆర్ఏఇ కిషోర్ తన నివేదికను చదువుతుండగా మద్దివంచ సర్పంచ్ కుషిని బాబురావు తమ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఇంత వరకు నిధులు కెటాయించలేదని అధికార పార్టీ పంచాయతీ సర్పంచ్ లకు లక్షల లక్షల రోడ్లు డ్రెయినేజీలు మంజూరు చేస్తూ విపక్షాలు అధికారంలో ఉన్న గ్రామ పంచాయతీలకు నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైన పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయింపు చేయాలని లేనియడల రాజీనామాకు సిద్దపడతామని అనగా ఎంపిపి కలగజేసుకొని మళ్ళీ వచ్చే అభివృద్ధి నిధులు అన్ని గ్రామ పంచాయతీలకి సమానంగా వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆర్.డబ్ల్యూ.ఎస్.ఏఇ వసుంధర నివేదిక చదువుతుండగా గార్ల ఎంపిటీసి శీలంశెట్టి రమేష్ కలుగచేసుకొని పట్టణంలో గత ఐదు రోజుల నుండి ప్రజలు నీళ్ళు లేక ఇబ్బందులు గురవుతున్న కనీస ఏర్పాట్లు చేయలేదని పైపులైన్ల పేరుతో రోడ్లను డ్రెయినేజీలను నాశనం చేస్తున్నారని మిషన్ భగీరథ పైపులైన్ల ద్వారా ప్రజలకు సరిపడా నీరు అందడంలేదని ప్రశ్నించగా ఇంకా పూర్తి స్థాయిలో పైపులైన్న కనెక్షన్లు ఇవ్వలేదని ఈ వారం రోజులు ప్రతి వీధిలో తిరిగి పరిశీలించి నీళ్ళు సరిపడా వచ్చేవిధంగా కృషి చేస్తామని అందుకు ప్రజలు తమ ఆదార్ కార్డు జిరాక్స్ లు అందించాలని ఏఇ కోరారు.మండల వ్యాప్తంగా మంచినీటి కొరత ఉన్నదని ఎండాకాలంలో నీళ్ళు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కనీస ఏర్పాట్లు చేయడంలో ఎంపిఓ సర్పంచ్ లు విఫలం చెందారని వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ఆరోపించారు.ఇప్పటికైన ప్రజలకు నీళ్ళ ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మండల సర్వసభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు మాత్రమే హజరు కావడంపట్ల ప్రజాప్రతినిధిలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సర్వసభ్య సమావేశానికి రాని శాఖలపై నోటీసులు జారీ చేసి ఉన్నత అధికారులకు చర్యలకు సిఫార్సు చేస్తామని ఎంపిడిఓ రవీందర్ తెలిపారు.అనంతరం మత్స్య, వైద్య, విద్యా, ఐసిడిఎస్, ఉపాధి తదితర శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపితోపాటు జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపిడిఓ రవీందర్, తహశీల్దారు రాము, కోఆప్షన్ సభ్యులు ఖధీర్ బాబా, ఎంపిటీసిలు, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

బోనకల్, ఏప్రిల్ 03(మనం న్యూస్) : మండల వ్యాప్తంగా సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి.మండల పరిధిలోని బోనకల్,రావినూతల,జానకీపురం మొత్తం మూడూ పాఠశాలలో పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.మండల వ్యాప్తంగా టెన్త్ విద్యార్థులు మొత్తం 440 మంది విద్యార్థులకు 438 మంది విద్యార్థులు హాజరయ్యారు.ప్రత్యేక అధికారులూ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.కాగా ఆయా కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.పరీక్షా కేంద్రాల్లో విద్యాశాఖ అధికారులు తాగునీటి సరఫరా,వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

ప్రశాంతంగా పది పరిక్షలు

99.5శాతం మంది విద్యార్థులు హాజరు : ఐదుగురు గైర్హాజరు..

కొణిజర్ల ఏప్రిల్ 3 (మనం న్యూస్) : పదవ తరగతి పరిక్షలు సోమవారం మొదటి రోజు ప్రశాంతంగా జరిగినవని ఎంఇఓ మోదుగు శాంసన్ తెలిపారు. మండలంలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన కొణిజర్ల, తనికెళ్ళ, సెయింట్ ఆలోసియస్ తనికెళ్ళ, సింగరాయపాలెం లలోని పరీక్షా కేంద్రాలలో సంబందించిన పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా సమయానికి హాజరై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో మండలంలో 99.5 శాతం మంది విద్యార్థులు హాజరై పది పరిక్షలు రాశారని తెలిపారు. మండలంలో మొత్తం పరిక్ష రాసే విద్యార్థుల సంఖ్య 790 మందికి గాను 785 మంది విద్యార్థులు హాజరు కాగా ఐదుగురు విద్యార్థులు మాత్రమే గైర్హాజరైనారని తెలిపి విద్యార్థులందరూ జరగబోయే పరీక్షలకు కస్టపడి చదువుకొని సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని సమయానుకూలంగా పరిక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరినారు.